నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
మంగళవారం 23 మే 2023

మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ ప్రారంభం



నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ దావు వినోద, జెడ్పిటిసి గొర్రె సాగర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బహిరంగ మార్కెట్‌లో మక్కలకు ధర లేనందున రైతులు నష్టపో కుండా క్వింటాలుకు రూ.1962 ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య ఏపీఎం మంజుల మండల సమైక్య అధ్యక్షురాలు కొక్కుల ఉమా సర్పంచ్ ఇరుకులపాటి పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్, ఏఈఓ సన్ని రైతులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

అవగాహన ర్యాలీ నిర్వహించిన ఎంపీపీ, జెడ్పీటీసీ



నవతెలంగాణ-చిట్యాల

పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ దావు వినోద, జెడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. సోమవారం మండల కేంద్రం లో ప్రధాన రహదారిపై ఎంపీడీవో రామయ్య ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ తప్పిదాల కారణంగా కాలుష్యం పెరిగి భూమికి పెను ప్రమాదం జరిగే అవకాశముందని, పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం మంజుల, సర్పంచి ఎరుకులపాటి పూర్ణ చంద్రరావు చిట్యాల ఎంపీటీసీలు దెబ్బట అనిల్ పద్మా నరేందర్ మండల సమైక్య అధ్యక్షురాలు కొక్కుల ఉమ, పంచాయతీ కార్యదర్శి రవి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల గుడిసెలు కూల్చడం అమానుషం

గృహ నిర్మాణ పథకం లేదు.. ప్రణాళిక లేదు
పేదల పై దాడి దుర్మార్గ చర్య
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

రాత్రనకా పగలనకా ఎండనకా వాననక కాయ కష్టం చేసి ప్రభుత్వానికి సంపద సష్టిస్తున్న పేదలపై పోలీసులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు దాడి చేసి దౌర్జన్యం చేసి గహాలు కూల్చడం అమానుషమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. సోమవారం మహబూబాబాద్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు వేసిన గుడిసెలను ఆయన సందర్శించి బాధితులను పరామర్శించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పట్టణ పేదల సంఘం రాష్ట్ర నాయకులు డీజే నరసింహారావుతో కలిసి జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు. గత ఎన్నికల ముందు దేశంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో కెసిఆర్ అనేక వాగ్దానాలు ఇచ్చి ఏ ఒక్కటి సంపూర్ణంగా నెరవేర్చలేదని అన్నారు. కేసీఆర్ ఒక అడుగు ముందుకేసి డబుల్ గహం ఇస్తానని హామీ ఇచ్చారని అన్నారు. కానీ రాష్ట్రంలో అక్కడక్కడ అరకొరగా పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. కట్టించిన డబుల్ గహాలు పేదలకు కంచకపోవడంతో ధ్వంసం అవుతున్నాయని అన్నారు. గహాలు తక్కువగా ఉండడంతో ఎవరికి పంచాలో అర్థం కాక బీఆర్ఎస్ నాయకులు తల మునకలవుతున్నారని అన్నారు. 9సంవత్సరాలుగా డబ్బులు గహాల కోసం ఎదురుచూసిన పేదలు విసిగి వేసారి పోయి ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని గుడిసెలు వేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలలో ప్రతిఘటన వస్తుందని అన్నారు. ప్రభుత్వంలో అన్యాక్రాంతమవుతుంటే అధికారులే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అక్రమంగా పట్టాలు చేస్తుంటే ఊరుకోలేని పేదలు ప్రభుత్వ భూములో ఎర్రజెండాలు పాతారని అన్నారు. మహబూబాబాద్ పట్టణంలో 255 సర్వే నెంబర్లు 170 ఎకరాల ప్రభుత్వ భూమిలో 50 ఎకరాల్లో గుడిసెలు వేసుకున్న 2000మంది పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ రంగాల కార్మికులు ఉపాధికి కోసం మానుకోటు వలస వచ్చి నిలువ నీడ లేక ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకుంటున్నారని అన్నారు. ఇలాంటి పేదలకు ప్రభుత్వం సర్వే చేసి ప్లాట్లు చేసి భూములు పంచి ఇండ్లు నిర్మించుకోవడానికి మూడు లక్షల ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. ఇందుకు విరుద్ధంగా కూల్చి వేయడం దారుణం అన్నారు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇల్లు నిమ్మించుకోవడానికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య మాట్లాడుతూ పేదలపై మహిళలు అని చూడకుండా పోలీసులు దాడి చేయడం దుర్మార్గ చర్య అన్నారు. పోలీస్ రెవెన్యూ అధికారులు భూ కబ్జాదాలకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అధికారులు కూడా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా భూ పోరాటాలల కొనసాగుతున్నాయని, పేదలకు భూములు దక్కినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిది సంవత్సరాల కాలంలో 3 లక్షల గహాలు కూడా నిర్మించలేదని అన్నారు. పేదలకు గహాలు నిర్మించి ఇస్తేనే ఇళ్ల స్థలాలు పంచితేనే ముఖ్యమంత్రి తన కుర్చీకి భవిష్యత్తు ఉంటుందని, లేదంటే ఆయన కుర్చీ పీకుతారని హెచ్చరించారు. హైదరాబాదులో మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు కార్పొరేట్ శక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే 111 జీవో రద్దు చేశారని ఎద్దేవా చేశారు. 58 జీవో ప్రకారం వెంటనే పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణ పేదల సంఘం రాష్ట్ర నాయకులు డీజే నరసింహారావు మాట్లాడుతూ.. మానుకోట పోలీసు రెవెన్యూ అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పేదల గుడిసెలు కూల్చి వేయడం చట్ట విరుద్ధమన్నారు. తెలంగాణ వ్యాప్తంగా భూ పోరాటాన్ని ఉధతం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ... మహబూబాబాద్ పట్టణంలో రెవెన్యూ పోలీస్ అధికారులు కార్పొరేట్ రియల్ ఎస్టేట్ భూస్వాములు అధికార పార్టీ నాయకులకు కుమ్మక్కై ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని అక్రమంగా పట్టా చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరంలో ఒక్కసారి కూడా అసైన్మెంట్ కమిటీ సమావేశం జరగలేదని అన్నారు? ఒక సెంటు భూమి కూడా పంచిన దాఖలాలు లేవని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు జిల్లా అధికారులు అమలు చేయడం లేదని అన్నారు. పేదలపై దౌర్జన్య కాండ కొనసాగిస్తే అధికారులైనా ప్రజాప్రతిలైన ఇంటికి పోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం, నాయకులు సమ్మెట రాజమౌళి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట యూటీఎఫ్ ధర్నా



నవతెలంగాణ-జనగామ

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యంలో రజని అధ్యక్షతన బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరావు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా అరకొర వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా ఉపాధ్యాయ, ఉద్యోగులు పని చేస్తున్నారని అన్నారు. ఏదో ఒక రోజు సర్వీస్ క్రమబద్ధీకరణ జరగకపోతుందా,స్కేల్ వేతనం పొందక పోతామా అనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం వైపు సానుకూలత లేకపోవడం,ముఖ్యమంత్రి హామీ మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగులు ఇప్పటివరకు పని చేస్తూ వస్తున్నారన్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగుల సమ స్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో 3 దశల పోరాటాలకు పిలుపునిచ్చిందని తెలిపారు. మొదటి దశ కార్యక్రమం జిల్లా కేంద్రాలలో చేశామని, 2వ దశ పోరాటంలో భాగంగా జూన్ 1, 2న స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు విజ్ఞాపన పత్రాలు అందజేస్తామని తెలిపారు. అప్పటికి సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో 3 వ దశ పోరాటంలో భాగంగా జూన్ 8న హైదరాబాద్‌లో మహా ధర్నా నిర్వహించనున్నామని తెలిపారు. అనంతరం డిమాండ్స్‌తో కూడిన మెమోరాండంను కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి మన్సూరికి అందజేశారు. కేజీబీవీ కో కన్వీనర్లు చైతన్య, ఎలిజబెత్, ఎస్ఓలు కష్ణవేణి, రజిత, ప్రశాంతి, రమ, హేమలత, లక్ష్మీ తో పాటు 125మంది కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు. ధర్నాలో యుటిఎఫ్ నాయకులు కృష్ణ, బాబయ్య కృష్ణ మూర్తి, కనకయ్య, రాజు, రమేష్, నర్సింహులు, ఉప్పలయ్య తదితరులు కూర్చున్నారు.

గ్రామాల్లో అధ్యాపకుల ప్రచారం



నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం నూతన అడ్మిషన్ల కొరకు కాటారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ ఆదేశాల మేరకు అధ్యాపకులు బుర్ర రాజబాబు గౌడ్, పోటు తిరుపతి రెడ్డి,సంపత్ అధ్యాపకులు చింతకాని అంకుశపూర్, బోర్ల గూడెం బుప్పారం గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. పదో తరగతి పాసైన విద్యార్థులను కలిసి కళాశాల ప్రత్యేకత, గ్రూప్స్ గురించి వివరిస్తూ వారిని అడ్మిషన్ చేసుకున్నట్లు తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఈసి గ్రూపులు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఉచితం గా పాఠ్యపుస్తా కలు పంపిణీ చేయబడతా యి అని విద్యార్థులకు వివరించారు. అడ్మిషన్ పొందే విద్యార్థులు తగిన సలహాల కొరకు క్రింది ఈ నంబర్ 9494101010 సంప్రదించగలరని ప్రిన్సిపాల్ నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ తో పాటు అధ్యాపకులు. రాజు గౌడ్, సంపత్ యాకూబ్ ,స్వామి,తిరుపతి దేవోజి పాల్గొన్నారు..



వీవోఏల డిమాండ్లు నెరవేర్చేంత వరకు సమ్మె ఆగదు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అభయ హస్తం డబ్బులు చెల్లించాలని తదితర డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె ఆగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఐకెపి వీఓఏలు ధర్నా చౌక్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్‌ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఐకేపీ వీఓఏ యూనియన్ జిల్లా కన్వీనర్ చింతా మౌనిక అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ మాట్లాడారు. 35 రోజులుగా తీవ్రమైన ఎండల్లో సమ్మె నిర్వహిస్తున్నారని, అనేకమంది వీరు వివోఏలు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోటం వల్లే సమ్మె ఉదతంలో భాగంగానే కలెక్టరేట్ ముట్టడి జరుగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె ఆగదని రాష్ట్ర ప్రభుత్వం నిరవధిక సమ్మె పట్ల నిర్లక్ష్యం విడనాడి వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేదంటే సెర్ప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ విఓఏ ఉద్యోగుల యూనియన్(సిఐటియు) నాయకులు సుధాకర్, శోభారాణి, కష్ణవేణి, పురుషోత్తం, లలిత, రోజా, వసంత, శ్రీను, హనుమంతు, మంజుల, శ్రీలత, సతీష్, సిఐటియు జిల్లా నాయకులు రాజమౌళి నాగన్న, శ్రీనివాస్, దుర్గారావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.





రోడ్డు ప్రమాదం... రెండు కుటుంబాల్లో విషాధం

తాతా-మనవరాలు దుర్మరణం

నవతెలంగాణ-రేగొండ

జయశంకర్-భూపాలపల్లి జిల్లా రేగొండమండలంలోని భాగిర్తిపేట ఆర్చి వద్ద టీవీఎస్ ఎక్సెల్‌ను పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అతివేగంతో ఢీకొట్టిన ఘటనలో తాత, మనవరాలు అక్కడికక్కడే మతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ప్రయాణికులు, గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రేగొండ మండలం లింగాల గ్రామానికి చెందిన దొంగల అక్షిత(14) తన తాత గణపురం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన నరాల చిన్న సమ్మయ్య అలియాస్ బుక్కయ్య(60) ఇంటికి ఇటీవల వేసవి సెలవులకు వెళ్ళింది. తిరిగి తన స్వగ్రామామైన లింగాలకు తాతతో కలిసి టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తున్నారు. ఈ క్రమంలో భాగిర్తిపేట స్టేజ్ వద్ద వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. దీంతో నరాల చిన్న సమ్మయ్య, అక్షిత అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కాగా సమ్మయ్యకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. పెద్ద కూతురు ములుగు జిల్లా వెంకటాపురం మండలం నారాయణపురం, చిన్న కూతురు రేగొండ మండలం లింగాలలో ఉంటున్నారు. చిన్న కూతురు బిడ్డ అక్షిత రోడ్డు ప్రమాదంలో మతి చెందింది. దీంతో రెండు కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోయాయి. సమాచారం తెలుసుకున్న రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మతదేహాలను పోస్టుమార్టం తరలించే క్రమంలో కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసి పెద్ద ఎత్తున తరలివచ్చి రేగొండ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. బస్ డ్రైవర్ పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతూ పరకాల భూపాలపల్లి రహదారిపై ధర్నా నిర్వహించారు. దీంతో పరకాల డిపో మేనేజర్ తమకు న్యాయం జరిగే విధంగా చేస్తానని సర్ది చెప్పడంతో కుటుంబ సభ్యులు ధర్నా కార్యక్రమాన్ని విరమించుకున్నారు. కాగా మతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

కలెక్టరేట్‌ను గొల్లకురుమల దిగ్బంధం





నవతెలంగాణ-జనగామ

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీఎంపిఎస్ ఆధ్వర్యంలో గొల్ల కురుమలు కలెక్టరేట్ ను ముట్టడించారు. సోమవారం జనగామ జిల్లా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం(జీఎంపిఎస్) ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చారు. వందల సంఖ్యలో వచ్చిన గొల్ల కురుమలు ఒక్కసారిగా కలెక్టరేట్లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అప్పటికే విషయాన్ని గమనించిన పోలీసులు కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద ఇనుప ముండ్ల కంచెను వేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గొల్ల కురుమలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బయట నుంచి నినాదించారు. ఈ సందర్భంగా యాదగిరి అధ్యక్షతన ఆందోళన కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు మోటే దేవేందర్. సాదం రమేష్ పాల్గొని మాట్లాడారు. గొల్ల కురుమలకు మునుగోడు తరహాలో నగదు బదిలీ ఇవ్వాలన్నారు. గొర్రెల కాపరి ప్రమాద వాషత్తు చనిపోతే రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. గొర్రెలకు ఉచిత బీమా పథకం ప్రవేశపెట్టాలి, ప్రతి గ్రామంలో గొర్రెలకు సామూహిక సెట్స్ నిర్మించాలని కోరారు. 50 సంవత్సరాలు నిన్ను నా ప్రతి గొల్ల కురుమకు 3000 రూపాయల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకుండా జి.ఎం.పి.ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామనిచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షులు గుండా వెంకటయ్య. ఎక్కల రాజబీరయ్య. జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు. జిట్టాబోయన రమేష్ దేవరుప్పుల మండల అధ్యక్షులు బుమాండ్ల కుమారస్వామి. నర్మట మండల అధ్యక్షకార్యదర్శులు వేల్పుల రాజు. పులిగిల్ల రాజు. రఘునాథ్ పల్లి మండల కార్యదర్శి గద్ద రాజు. జఫర్ గడ్ మండల అధ్యక్షకార్యదర్శులు కత్తుల రాజు. గొలుసుల కుమారస్వామి. చిల్పూర్ మండల కార్యదర్శి ఆవుల ప్రభాకర్. లింగాల ఘనపూర్ కార్యదర్శి కర్రె కష్ణ. వివిధ గ్రామల సోసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : గొర్రెల పంపిణీలో నగదు బదిలీ అమలు చేయకుంటే గొల్ల కురుమలు ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ హెచ్చరించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. కొరివి రోడ్ లోని ధర్నా చౌక్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొళ్ళం అశోకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం నాలుగు సంవత్సరాలు అయినా కూడా పూర్తి కాలేదని వారు ఎద్దేవా చేశారు. మొదటి విడత పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు అయినా కూడా రెండో విడత ప్రారంభించకపోవడం సిగ్గుచేటని అన్నారు. మొదటి విడత గొర్రెల పంపిణీలో అనేక అవకతవకలు అవినీతి జరిగిందని దానివల్ల ఆంధ్ర బ్రోకర్లు బాగుపడ్డారని గొల్ల కురుమలకు నష్టం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేస సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు మూడు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గొర్రెల పంపిణీ వేగవంతం చేయకుంటే, గొల్ల కురుమల ఆగ్రహానికి గురికాక తప్పదని, గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ శశాంకకు జిల్లా ప్రతినిధి బందం వెళ్లి అందజేశారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ మీ డిమాండ్లను ప్రభుత్వం దష్టికి తీసుకొని వెళ్తానని, ప్రభుత్వం కూడా గొర్రెలు పంపిణీ చేయడానికి సానుకూలంగా ఉందని హామీ ఇచ్చారు. జిల్లా గౌరవ అధ్యక్షులు చెలగొల్ల మల్లయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి గోవిందు,దూదిమెట్ల మోహన్రావు గంద్రకోటి కుమార్, చిన్నాలా కట్టయ్య పరిసబోయిన మహేష్, కోడి మురళి, రాకేష్ యాదవ్, కొండ రాము పాల్గొన్నారు.

పకడ్బందీగా క్రీడా పోటీల నిర్వహణ

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

పకడ్బందీగా సిఎం కప్ 2023 జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం భూపాలపల్లి లోని అంబేద్కర్ స్టేడియంలో 3 రోజుల పాటు నిర్వహించే జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచేందుకు ప్రభుత్వం యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో మే 15 నుంచి 17 వరకు అన్ని మండలాల పరిధిలోని గ్రామీణ ప్రజలను, యువతను భాగస్వామ్యం చేస్తూ 5 రకాల క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఈ రోజు నుంచి 3 రోజుల పాటు అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తామన్నారు. క్రీడాకారులకు భోజన వసతి, చల్లని త్రాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. మండలస్థాయిలో జరిగిన పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులను అభినందించారు. ఇక్కడ గెలిచిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో సైతం రాణించి జిల్లాకు అధిక సంఖ్యలో మెడల్స్ తీసుకొని రావాలని కోరారు. జిలాస్థాయిలో అదనంగా బ్యాడ్మింటన్, రెజ్లింగ్, బాక్సింగ్, స్విమ్మింగ్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్ పోటీలతో పాటు మొత్తం 11 రకాల క్రీడా పోటీలను 3 రోజులు నిర్వహించి, విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని అన్నారు. క్రీడల నిర్వహణకు అధికారులతో పాటు 60 మంది పీఈటీ, పీడిలు పని చేస్తారని తెలిపారు. భూపాల్ పల్లి జిల్లాలో చిట్యాల, కాటారం మండలాలలో మినీ స్టేడియం నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించామని, త్వరలో అక్కడ రెండు మినీ స్టేడియాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దీని ద్వారా జిల్లాలో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించుటకు అవకాశం కల్గుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు ముగుస్తున్న నేపథ్యం దశాబ్ది వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. దానికంటే ముందు యువతకు క్రీడా పోటీల కార్యక్రమం చేపట్టామని అన్నారు. సీఎం కప్ 2023 పోటీలు మండల స్థాయిలో విజయవంతంగా ముగిశాయని అన్నారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో జరుగుతున్నాయని, మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే కబాడీ పోటీలలో ఉత్సాహవంతంగా పాల్గొని బాక్సింగ్, వివిధ పోటీలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ శోభ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమేష్ బాబు,జెడ్పీ సి.ఈ.ఓ.విజయలక్ష్మి , డి.వై.ఎస్.ఓ బి.సునీత, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



అశోక్ పటేల్ ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవంతం చేయాలి

ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క

నవతెలంగాణ- ములుగు

కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్ ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం ఉంటుందని, జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే దనసరి సీతక్క పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగు జిల్లా సమన్వయ కమిటీ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఎమ్మెల్యే సీతక్క హాజరై పైడాకుల అశోక్ పటేల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కొన్నేళ్లుగా వారి తండ్రి పైడాకుల కష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేశారని, అశోక్ కూడా చిన్నప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా ఉంటూ యూత్ నాయకుడిగా, ఎన్ఎస్యుఐ నాయకులుగా ఒక్కో మెట్టు ఎక్కుకుంటూ ఇప్పుడు జిల్లా అధ్యక్ష పదవిని దక్కించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి మంచి పదవులు దక్కుతాయనడానికి అశోక్ ఉదాహరణ అన్నారు. ములుగు గట్టమ్మ తల్లి ఆలయం దగ్గరి నుండి జంగలపల్లి వరకు భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పని చేయాలని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని, ప్రతి ఒక్కరు తమ శక్తి మేరకు పని చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం ఇటీవల వడగాలి, వాన వలన ఇంటి పై కప్పులు కొట్టుకుపోయి నష్టపోయిన వారికి, అలాగే వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పూజారి సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఇరుసవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా, బొల్లు దేవేందర్, చిటమట రఘు, ఎండి.అఫ్సర్ పాషా, మైల జయరాం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆకుతోట చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

మండలములోని బస్వరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధి కేటీకే - 8 ఇంక్లైన్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్‌టీయుసి ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులతో గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు. హాజరై మాట్లాడారు. సింగరేణి కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను కార్మికులకు వివరించారు. సింగరేణి కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించడం ఖాయమన్నారు. ఈ గేట్ మీటింగ్ లో ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పసునూటి రాజేందర్, సెంట్రల్ సోషల్ మీడియా ఇంచార్జీ కె.వేణు గోపాల్, బ్రాంచి సెక్రటరీ లు రాజయ్య, రాములు, అశోక్, పిట్ సెక్రటరీ బండి శ్రీనివాస్, రామ్ చందర్, కుమార్, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, టౌన్ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, గణపురం మండల ప్రెసిడెంట్ రేపాక రాజేందర్,, నాయకులు ఉడుత రవి, సమ్మిరెడ్డి, చరణ్, పథ్వీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ములుగు, భూపాలపల్లి

మంగళవారం 23 మే 2023

తక్కువ వడ్డీతో రుణాలు అందించాలి

కేఎల్ఎం గోల్డ్ లోన్ బ్రాంచ ప్రారంభంలో ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ- ములుగు

జిల్లా ప్రజలకు తక్కువ వడ్డీతో గోల్డ్ పై రుణాలు అందించాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు.జిల్లా కేంద్రములో కేఎల్ఎం గోల్డ్ లోన్ బ్రాంచ్ ను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి,తో పాటు కేఎల్ఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రంను పరిశీలన



నవతెలంగాణ-హాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామపంచాయతీలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ పరిశీలించడం జరిగింది. ఈ కేంద్రం వద్ద లారీలకు మరియు గన్ని సంచులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీఓ ప్రసాద్, సర్పంచ్ ఓటేటి పద్మా రవీందర్ రెడ్డి, ఏపీవో రమేష్ రైతులు, తదితరులు ఉన్నారు.



జీసీసీ పెట్రోల్ బంక్‌లో క్వాలిటీ క్వాంటిటీ సర్వీసులు : జీసీసీ మేనేజర్ దేవ్

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని గంపోనిగూడెం శివారు మార్కెట్ గోడౌన్‌ల వద్ద ఏర్పాటు చేసిన జీసీసీ పెట్రోల్ బంక్‌లో ఈ నెల 20 నుండి ట్రయల్ రన్ ప్రారంభించి వినియోగదారులకు క్వాలిటీ క్వాంటిటీ పెట్రోల్ సేవలు అందించనున్నట్లు ఏటూరునాగారం జీసీసీ మేనేజర్ జె.దేవ్, భారత్ పెట్రోలియం సేల్స్ ఆఫీసర్ రాహుల్ తెలిపారు. సోమవారం బంక్‌ను సందర్శించిన దేవ్, రాహుల్ లు పెట్రోల్ నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. ట్రయల్ రన్ లో భాగంగా ఆదివారం కొందరు వినియోగదారులు పెట్రోల్ పాటు నీరు వచ్చినట్లు తమ దృష్టికి తెచ్చారని, దాని నివృత్తికి భారత్ పెట్రోలియం సేల్స్ ఆఫీసర్ రాహుల్ బృందం సోమవారం బంక్ ట్యాంకర్లలోని పెట్రోల్, డీజిల్ నిలువలను పరిశీలించినట్లు తెలిపారు. నూతన బంక్ ఏర్పాటు సమయంలో పైపులైను ఫిటింగ్ లీకేజీలను కనిపెట్టేందుకు వెల్డింగ్ పాయింట్ల వద్ద నీటితో చెకింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఆక్రమంలో పైపు లైన్లలో అక్కడక్కడా నీటి బిందువులు ఉండి ట్రయల్ రన్‌లో అవి పెట్రోల్‌తో కలిసి బయటకు రావడం సహజమన్నారు. అవగాహన లేని కొందరు పెట్రోల్ లో నీరు ఉందని ప్రచారం చేయడం తగదన్నారు. జీసీసీ ఆధ్వర్యంలో జిల్లాలోని మంగపేట, ముప్పనపల్లి, రాజుపేట, వీరభద్రవరం, ఇంచర్ల, బండారుపల్లి, తాడ్వాయి, అన్నారం గ్రామాల్లో 8 పెట్రోల్ బంక్‌లను నిర్వహిస్తున్నామని అన్నారు. అన్ని బంక్ లలో క్వాలిటీ క్వాంటిటీ ప్రమాణాలతో కల్తీలేని నాణ్యమైన పెట్రోల్ వినియోగదారులకు అందిస్తూ తమ సిబ్బంది ప్రజల మన్ననలు పొందుతున్నట్లు మేనేజర్ దేవ్ తెలిపారు. ట్రయల్ రన్ పూర్తి కాగానే జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో బంక్ ప్రారంభించి మండల ప్రజలకు అంకితం చేయనున్నట్లు తెలిపారు.



ఉపాధిహామీ పనులను పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ గ్రామీణ ఉపాది హామీలో భాగంగా గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉపాది ఏపీఓ గిరి హరీష్ సిబ్బందితో కలిసి ఎడ్లపల్లి గ్రామంలో కూలీలు చేస్తున్న పని ప్రదేశాలను సోమవారం పర్యవేక్షణ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూలీలు ముఖ్యంగా షిఫ్ గ్రేడింగ్, చెరువు పూడికతీత, ఖండింత కందకాలు,అడవుల్లో బంటాలు పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమృత్ సరోవర్ లో భాగంగా కొత్తగా నిర్మాణం చేపట్టిన నీటి కుంటను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కూలీల హాజరును తనిఖీ నిర్వహించారు.మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాది పనులు జోరుగా కొనసాగుతున్నాయని, మొత్తం కూలీలు 2,982 మంది పనులకు వెల్లుతున్నారని చెప్పారు. కూలీలకు రోజు ప్రభుత్వం అందించే రూ.272 కూలి రావాలంటే ప్రతి కూలి కొలతలు ప్రకారం పని చేయాలని తగు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలన



నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలోని పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం స్థానిక ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి పరిశీలించారు. సెంటర్‌లోని రైతులను ధాన్యం ఎగుమతులు సక్రమంగా జరుగుతున్నాయా, లారీలు సక్ర మంగా వస్తున్నాయా, ధాన్యం ఎగుమతులలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం కల్పించాలని, కాంటాలు తొందరగా చేయించి ధాన్యాన్ని మిల్లులకు తొందరగా పంపించాలని సెంటర్ ఇన్చార్జి కి సూచించారు. ఎంపీపీ వెంట ఎంపీడీవో అనిత, సెంటర్ ఇన్చార్జి సరి గోమ్ముల రవి, రైతులు బొల్లు సరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటలను పరిశీలన



నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలంలోని దామరాంచపల్లి గ్రామంలో సోమవారం ఇటీవల ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షాలకు నష్ట పోయిన పంటలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ భాస్కర రెడ్డి, రైతు బంధు జిల్లా సమన్వయ కమిటీ కో ఆర్డినేటర్ హింగె మహేందర్ గ్రామంలోని వరి, ఇతర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నష్టాలను వ్యవ సాయ విస్తరణ అధికారులచే సర్వే చేసి, రైతుల జాబితాను, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా దృష్టికి తీసుకువెళ్లి పంట నష్టం పరిహారం అందేలా కృ చేస్తామని అన్నారు. మండలం లోని పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందొద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పెద్ది వాసుదేవరెడ్డి, సర్పంచ్ జూపాక నీలా నీలంబ్రం, మాజీ సర్పంచ్ బండి కిరణ్ గౌడ్, నాయకుల కృష్ణారెడ్డి, బొట్ల మొగిలి, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి : సర్పంచ్



నవతెలంగాణ-హాదేవపూర్

మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు నాయకత్వంలో ఒక ఉద్యమంలా స్వచ్ఛ గ్రామం కోసం పరిశుభ్రత పండుగలు కొనసాగుతున్నాయి. సోమవారం 16వ రోజు ఇషాక్ ఉస్సేన్ ఇంటి నుండి శుభ్రం పనులు ప్రారంభమయ్యాయి. సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చామని,తమ పదవీ కాలంలో చివరి నిముషం వరకు గ్రామాభివృద్ధికే పాటుపడుతామని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. జనాభా పరంగా,విస్తీర్ణంలో అతి పెద్ద గ్రామం అయినప్పటికీ,రోజు వారీ పరిశుభ్రతలో ముందంజలో ఉంచుతున్నామని అన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అన్నారు.గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా తెలియజేసే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని అన్నారు. గ్రామానికి సేవ చేయడానికే తానున్నానని అన్నారు.గ్రామాన్ని శుభ్రంగా ఉంచే బాధ్యత గ్రామ పంచాయతీలదే అన్నట్లు,శుభ్రం చేసిన వాడల్లో చెత్త వేస్తూనే ఉంటున్నారని అన్నారు. ప్రజలు భాగస్వామ్యం అయితేనే గామం అభివృద్ధిలో ముందడుగు వేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఇషాక్ ఉస్సేన్, పారిశుధ్య కార్మికులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు.సోమవారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి జిల్లాలో జరుగుతున్న పనుల వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో 186 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 12330 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 20 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉందని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి చేసేందుకు స్థలం ఇబ్బంది ఉన్న నేపథ్యంలో ప్రతి మండలంలో కోనుగోలు కేంద్రాలకు సమీపంలో తాత్కాలికంగా ధాన్యం భద్రపరిచేందుకు అవకాశం ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సింగరేణి సంస్థ భవనాలు, వివిధ ప్రదేశాలు గుర్తించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తహసిల్దార్ లు ప్రతి రోజూ వారి పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి క్షేత్ర స్థాయిలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 12వేల330 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 11వేల880 మెట్రి టన్నులను రైస్ మిల్లులకు రవాణా చేశామని తెలిపారు. రైతుల నుంచి చివరి గింజ వరకు మద్దతు ధర్పై దాన్యం కొనుగోలు చేస్తామని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రైస్ మిల్లర్ల వద్ద స్థలం సమస్య ఉండటం, క్షేత్రస్థాయిలో కొన్ని ఇబ్బందులు ఉండటం వల్ల రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడిలో కొంత ఆలస్యం జరిగిందని అన్నారు. ఇకనుంచి ఆ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి మండలానికి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ స్వర్ణ లత, సివిల్ సప్లై డీఎం రాఘవేందర్, డీసీఎస్ఓ వాజిద్ అలీ, డీసీఓ మద్దిలేటి, 11 మండలంలోని తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీతో ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-మంగపేట

ప్రభుత్వం అందించే కల్యాణలక్ష్మీ షాదీముబారక్ పథకాలతో పేదల కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ వై.శ్రీనివాసులు అధ్యక్షతన సొసైటీ చైర్మన్ తోట రమేష్‌తో కలిసి ఆమె లబ్దిదారులకు ర్పాటు చేసిన కల్యాణలక్ష్మీ షాదీముబారక్ పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలోని 25 గ్రామపంచాయతీలకు చెందిన 135 మంది లబ్దిదారులకు కోటీ 35 లక్షల 15 వేల 660 రూపాయల చెక్కులను అందజేశారు. ఇందులో 83 మంది బీసీ, ఈబీసీలకు, 31 మంది ఎస్టీలకు, 13 మంది ఎస్సీలకు, 8 మంది మైనార్టీ (బీసీ-ఈ)లకు చెక్కులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందాలన్నారు. తల్లి తండ్రులు 18 యేండ్లు నిండిన తర్వాతనే ఆడ పిల్లలకు పెళ్ళిలు చేయాలని సీతక్క కోరారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ ద్వార ప్రభుత్వం అందించే లక్షా నూట పదహారు రూపాయల డబ్బులను ప్రతి తల్లి తండ్రి సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిప్యూటీ తహశీల్దార్ జె.మల్లేశ్వరరావు, ఆర్ఐ కుమారస్వామి, రెవిన్యూ సిబ్బంది, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై యువకుల దాడి

ఫర్నిచర్ ధ్వంసం, ఒకరికి గాయాలు, నలుగురి అరెస్టు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మద్యం దుకాణాల్లో మద్యం కొనుగోలు చేసి డబ్బులు అడిగితే రౌడీల్లా రెచ్చిపోయి మద్యం దుకాణాలపై దాడి చేసి హల్చల్ చేసిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. సోమవారం కొయ్యూరు పోలిస్ స్టేషన్‌లో కాటారం సిఐ రంజిత్‌రావు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. కాటారం మండలం గంగారం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న వెంకటేశ్వర మద్యం దుకా ణంలో కాటారం మండలానికి చెందిన సుమన్, ఏడుకొండలు. శ్రీహరి, దామోదర్ అనే నలుగురు వ్యక్తులు మద్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా మద్యం దుకాణం పై సిబ్బంది పై దాడి చేసి ఫర్నిచర్ ను ధ్వంసం చేసినట్లు తెలిపారు. అనంతరం కొయ్యూరు శ్రీనివాస వైన్స్ వద్దకు చేరుకుని 12 బీర్లు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా దాడికి తెగబడ్డారు. వైన్స్‌లో పని చేస్తున్న సాగర్. రాజేంద్రప్రసాద్ దాడి నుంచి తప్పించుకోగా దనంజయ్ అనే వ్యక్తికి తీవ్ర రక్త గాయలైనట్లుగా తెలిపారు. మద్యం మత్తులో రౌడీల్లా ప్రవర్తించిన నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వారి వెంట కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, కాటారం ఎస్ఐ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైస్ మిల్లులో దొంగల బీభత్సం

2 లక్షల విలువైన మోటార్లు చోరీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలని నర్సాపురం శివారులో ఉన్న శ్రీదుర్గా పారా బాయిల్డ్ రైస్ మిల్లులో దొంగలు భీబత్సం సష్టంచి సుమారు 2 లక్షల విలువైన 50 హెచ్ పి రెండు, 20 హెచ్ పీ మూడు, 15 హెచ్‌పీ మూడు మోటార్లు దొంగిలించినట్లు యజమాని సాగి సీతారామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు రెండు నెలలుగా పని మనుషులు లేని కారణంగా మూసి ఉంచామని ప్రతి రోజు ఉదయం, రాత్రి మిల్లుకు వెళ్లి పరిసరాలు పరిశీలించి వస్తున్నామన్నారు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు మిల్లు కిటికీలు పగులగొట్టి చొరబడి సుమారు 2 లక్షల విలువైన వర్కింగ్ లో ఉన్న 7 మోటార్లు వాటి వైర్లు దొంగిలించినట్లు తెలిపారు. అదే విధంగా మండల కేంద్రంలోని గౌరారం వాగు సమీపంలో తాము నూతనంగా నిర్మిస్తున్న ఇంటి వద్ద ఉన్న మోటారు స్టార్టర్లను దొంగలు దొంగిలించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై సోమవారం పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 32 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి పి ఓ, శామ్యూల్, డి ఆర్ డిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్లో ఉండొద్దు

జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వైవి గణేష్

నవతెలంగాణ- ములుగు

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని వాటికి కారణాలు ఉంటే ప్రజలకు తెలియపరచాలని ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉండొద్దని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ వైవి గణేష్, డిఆర్ఓ రమాదేవితో కలిసి ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. ప్రజావాణిలో భూమి సమస్య పై 17, పెన్షన్ 1, ఇతర సమస్యల పై 17, మొత్తం 35 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల్లో పెండింగ్లో ఉన్న అర్జీల వివరాలు తెలుపుతూ ఆన్లైన్ లో పెండింగ్లో ఉండొదని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల హాజరు తప్పనిసరి ములుగు వెలుగులో యాప్ ద్వారా హాజరై నమోదు చేసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లావిద్యాశాఖ అధికారి పానిణి, డిసిఓ. సర్దార్ సింగ్, డిసిఎస్ఓ అరవింద్ కుమార్ రెడ్డి, డిడబ్ల్యుఓ ఈపి ప్రేమలత, డిఎం రాములు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అండగా ఎమ్మెల్యే, కలెక్టర్



నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండలం పాసిగడ్డతండా గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయిన నలుగురి అనాథ పిల్లలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాలు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు కోల్పోయి గత రెండు సంవత్సరాల నుండి అనాథ లుగా తమ పాత ఇంటిలోనే జీవనం కొనసాగిస్తున్నారు ఇటీవల కురిసిన ఈదురు గాలుల వర్షానికి అనాథ పిల్లలు ఉంటున్న రేకులషెడ్డు పైకప్పు పూర్తిగా లేచిపోవడంతో వారు నిరాశ్రయులు అయ్యారు. స్పందించిన పలువురు ఆర్థిక సహాయాన్ని అందించారు. స్పందించిన జడ్పీటిసి గొర్రె సాగర్, సర్పంచ్ లావుడియా రజిత-హరిభూషణ్ ఎమ్మెల్యే గండ్ర, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి నలుగురు పిల్లలైనా భూక్యా తిరుపతి, లక్ పతి, సంజన, రాజ్ కుమార్ లకు విద్య, బాగోగులు చూసుకుంటామని, గహ నిర్మాణానికి కషి చేస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట చిట్యాల మండల నాయకులు పెరుమాండ్ల రవీందర్ చాడ ఆనంద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ కార్డులు పంపిణీ



నవతెలంగాణ-రేగొండ

జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా మండలంలోని దుంపిలపల్లీ గ్రామంలో సోమ వారం సర్పంచ్ మెరుగు విజయ్ కుమార్ అధ్యక్షతన డ్రైవింగ్ లైసెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర హాజరై యువకులకు కార్డుల పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ తమ తండ్రి మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం జీఎంఆర్ఎం ట్రస్టు నెలకొల్పి నియోజకవర్గంలోని అన్ని మండ లాల్లో ఉచితంగా కార్ డ్రైవింగ్ నేర్పించడంతోపాటు లర్నింగ్ , డ్రైవింగ్ లైసెన్స్ ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. ట్రస్ట్ ద్వారా జిల్లా కేంద్రంలో పోటి పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు భోజన వసతితో పాటు ఉచితంగా కోచింగ్ ఇస్తున్నామన్నారు. ఎస్ఐ కానిస్టేబుల్ గ్రూప్ 2, 4 ఉద్యోగులకు ఎంపికైనట్లు తెలిపారు. రానున్నరోజుల్లో తమ ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ఎం జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతంరెడ్డి, జెడ్పీటిసి విజయ, సర్పంచ్లు భాస్కర్, స్వర్ణలత సుధాకర్, జిల్లా కోఆప్షన్ సభ్యుల రహీం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, నాయకులు ఉమేష్ గౌడ్, రాజేశ్వరరావు రాజేందర్, ప్రశాంత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాహణ లేని పాలక మండలి రద్దు చేయాలి


డీసీఓ కు విరభద్రవరం సొసైటీ మహిళా సభ్యుల వినతి



నవతెలంగాణ-వెంకటాపురం

నిర్వహణ సక్రమంగా లేని కారణంగా శ్రీ ఆంజనేయ ఇసుక సొసైటీ ని రద్దు చేయాలని విరభద్రవరం సొసైటీ మహిళా సభ్యులు సోమవారం జిల్లా సహకార సంఘం అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. శ్రీ ఆంజనేయ ఇసుక సొసైటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రజిని గత 5 సంవత్స రాలుగా సంఘం కు సంభందించిన నిర్వహణ సక్రమంగా చేయడం లేదని అన్నారు. గతం లో జిల్లా సహకార సంఘం అధికారుల దృష్టికి సొసైటీ సభ్యులు తీసుకెళ్లినట్లు తెలిపారు. స్పందించిన జిల్లా సహకార సంఘం అధికారి సంఘం నిర్వాహణ తీరును పరిశీలించినట్లు పేర్కొన్నారు. సంఘంకు సంభందించి రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని, ప్రతి నెల నిర్వహించాల్సిన సమావేశాలు ఏర్పాటు చేయలేదని ,జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినా సమావేశం నిర్వహించలేదని ఆరోపించారు. జనరల్ బాడీ నిర్వహించకుండా 2022-23 సంవత్సరానికి సంబంధించిన ఆదాయ వ్యయాలు, ఆడిట్ చేయకుండా బారి కుంభకోణం చేసినట్లు తెలిపారు. సొసైటీ నిర్వాహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సొసైటీని రద్దు చేయాలని సభ్యులు ఈశ్వరి,రమణ,కన్నమ్మ లతో పాటు మరో 23 మంది మహిళా సభ్యులు ఫిర్యాదు చేశారు.

ఘనంగా భాగ్యవర్మారెడ్డి జయంతి



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో సోమవారం మాదరి భాగ్యవర్మా రెడ్డి జయంతి సందర్భంగా బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మదూకర్ వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ సంఘ సంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. 1906-1933 మధ్య హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠ శాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని అన్నారు. జగన్‌మిత్రమండలి, మన్యసంఘం, సంఘ సంస్కార నాటకమండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాద్ ప్రాంతంలో సంఘసంస్కరణలకు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మెన్ లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాపు, కాటారం మార్కెట్ కమిటీ చైర్మెన్ మమత మనోహర్, మండలం యూత్ అధ్యక్షులు అలిమ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.




క్యాన్సర్ చికిత్స చేయించుకోవాలి

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్

నవతెలంగాణ - ములుగు

క్యాన్సర్ ప్రాథమిక స్థాయిలోనే గుర్తించుకొని తగిన చికిత్స చేయించుకోవాలని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులుగౌడ్ అన్నారు. సోమవారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలలో ప్రతిమ హాస్పిటల్ వైద్య బృందంతో ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, ఎమ్మెల్యే సీతక్క, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారించుకొని క్యాన్సర్ రూపుమాపడానికి బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా యంత్రాంగానికి, ప్రతిమ వైద్య సిబ్బంది సేవలను కొనియాడారు. జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ ములుగు జిల్లా మారుమూల గిరిజన ప్రాంతమైన ఇక్కడ వైద్యం, విద్య పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ ప్రాంతంలో ప్రతిమ హాస్పిటల్ వైద్య బృందంతో క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేయటం చాలా సంతోషం అన్నారు. ప్రతిమ హాస్పిటల్ వైద్య బృందం జిల్లాను దత్తత తీసుకుంటే అధికార యంత్రంగా అంతా అండదండలుగా ఉంటదని అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసించే ప్రజలు వైద్య పరీక్షల కోసం హైదరాబాదు, హనుమకొండ లాంటి పట్టణాలకు వెళ్లి చేయించుకోలేకపోతున్నారన్నారు. అలాంటి వారికి ఇలాంటి శిబిరాలు దోహద పడతాయని అన్నారు. కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ క్యాన్సర్ తో బాధపడే వారి కోసం ఉచిత మెగా క్యాన్సర్ శిబిరం ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలలో 22, 23, 24 తేదీలలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఐటీడీఏ ద్వారా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 45 సంవత్సరాలు పైబడిన స్త్రీలు ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ నిర్ధారించుకుంటే వారికి ఉచితంగా వైద్యం అందించేందుకు ప్రతిమ హాస్పిటల్ సంసిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా వ్యవసాయ సమన్వయ సమితి అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, జెడ్పి కోఆప్షన్ మెంబర్ వలియా బి, ఎంపీపీ విజయ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, జెడ్పి సీఈవో ప్రసూన రాణి, డిపిఓ వెంకయ్య, సర్పంచ్ రామ్మూర్తి, సిహెచ్సి సూపర్ ఇండెంట్ డాక్టర్ సురేష్, తహసిల్దార్ లక్ష్మణ్, ప్రతిమ హాస్పిటల్ డాక్టర్ ప్రతీక్, డాక్టర్ అవినాష్, డాక్టర్ సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా యువత క్రీడల్లో రాణించాలి



మారుమూల జిల్లా అయినా ములుగు జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. సోమవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో 3 రోజుల పాటు నిర్వహించు జిల్లా స్థాయి సీఎం కప్ 2023 క్రీడా పోటీలను జిల్లా పరిషత్ చైర్మన్ జగదీష్, జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ ఐటీడీపీఓ అంకిత్, అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులచే ప్రతిజ్ఞ చేయించి ఆయన మాట్లాడారు. కుసుమ జగదీష్ ఎన్నో త్యాగాలు చేశారని వారి సేవలను కొనియాడారు. ఏటూరు నాగారం లాంటి చైతన్య ఉన్న ప్రాంతంలో ఏకలవ్య లాగా ఆడే 5000 మంది క్రీడాకారులు సీఎం కప్ పోటీల్లో పాల్గొనడం సంతోషమని అన్నారు. రాష్ట్రంలో క్రీడాకారులకు ఎన్నో స్పాన్సర్స్ వస్తున్నాయన్నారు.జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు కోటి రూపాయలు సహాయం అందిస్తూ జూబ్లీహిల్స్ బంజర హిల్స్ లాంటి ఏరియాలో ఇంటి స్థలాలు కూడా సమకూరుస్తున్నట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో 17వేల గ్రామాల్లో తెలంగాణ క్రీడ మైదానాలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. రాష్ట్ర ఏర్పడక ముందుకు ఆంధ్రప్రదేశ్ లాంటి ప్రాంతం అన్నపూర్ణంగా ఉండేదని, ఇవాళ తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా మారిందని స్పష్టం చేశారు. జడ్పీ పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ క్రీడా మైదానాలు ప్రతి ఊరిలో నెలకొల్పామన్నారు. జిల్లాకు క్రీడాకారులు మంచి పేరు తీసుకువచ్చి రాష్ట్రస్థా యిలో రాణించాలన్నారు. కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కల్గించే క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచేందుకు ప్రభుత్వం యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో మే 15 నుంచి 17 వరకు అన్ని మండలాల పరిధిలోని గ్రామీణ ప్రజలను, యువతను భాగస్వామ్యం చేస్తూ 5 రకాల క్రీడా పోటీలను విజ యవంతంగా నిర్వహించామని తెలిపారు. అత్యంత ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఈ రోజు నుంచి 3 రోజుల పాటు జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో 3 రోజులు నిర్వహించి, విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయిలో ఎంపికై జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. సీఎం కప్ క్రీడా పోటీలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు జిల్లా అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రజాప్రతినిధులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, మండల స్థాయిలో జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు అందించిన సహకారం ప్రశంసనీయమని అన్నారు. ఐటీడీఏ పీవో అంకిత్ మాట్లాడుతూ యువతీ, యువకులు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గోనాలని, క్రీడాకారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ జగదీష్, జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ ఐటీడీపీఓ లతో కలిసి వాలీబాల్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్, జిల్లా వ్యవసాయ సమన్వయ సమితి అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, జెడ్పీ వైస్ చైర్మన్ బడే నా, జెడ్పి కోఆప్షన్ మెంబర్ వలియా బి, ఎంపీపీ విజయ, జెడ్పి సీఈవో ప్రసూన రాణీ, జిల్లా యువజన క్రీడా అధికారి పివిఆర్ చారి, డిపిఓ వెంకయ్య, సర్పంచ్ రామ్మూర్తి, తహసిల్దార్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు ప్రిన్సిపాల్ కనక లక్ష్మి సన్మానం



నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో ఉన్న కస్తూరిబాగాంధీ విద్యాలయంలో పదవ తరగతిలో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ కనకలక్ష్మి సోమవారం ఘనంగా సన్మానించారు. కాటారం మండలం గూడూరు గ్రామానికి చెందిన అనుమాల. రవిచందన 9.5 జీపీఏ సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారు. అనుమాల వైష్ణవి 9.2 జీపీఏ, పంకెన గ్రామానికి చెందిన పాగె గీతాంజలి 9.0 జీపీఏ సాధించారు. జిల్లాలోనే ఈ విద్యాలయం ఉత్తమ ఫలితాలు సాధించిందని, భవిష్యత్తులో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించాలని ప్రిన్సిపాల్ అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన తల్లితండ్రులు, గ్రామస్తులు, తోటి విద్యార్థినిలు,భోదన సిబ్బంది, విద్యాలయం సిబ్బంది అభినందించారు. గ్రామ యూత్ నాయకులు మాట్లాడుతూ మారు మూల వెనకబడిన ఈ ప్రాంతంలో ఉన్న విద్యాలయంను పాఠశాల, కళాశాల విద్యార్థినిలు ఉపయోగించుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఈ విద్యాలయంలో చదివిన విద్యార్థినిలు డాక్టర్స్, ఇంజనీర్స్, లాయర్స్, టీచర్లు, రాజకీయ నాయకులు అయ్యి ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు. ఉపాధ్యాయినిలు రజిత, శ్రీలత, రమ్య, భాగ్యమరియు పిఈటి మేడం సుమలత, పంకెన గ్రామ సర్పంచ్ బొచ్చు. శ్రీనివాస్, యూత్ నాయకులు కమ్మల, రంజిత్, పాగె. సంతోష్, గ్రామ పెద్దలు మేకల రాజక్క, కాల్వపల్లి, సుధాకర్, మోతె. కిష్టయ్య పాగె బానయ్య ఉన్నారు.

ఎమ్మెల్యే కూతురి పెళ్లి, రిసెప్షన్‌కి స్థలపరిశీలన చేసిన ఏసీపీ, సీఐలు

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతుల కుమార్తె వివాహ విందు కార్యక్రమానికి ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్ ఎస్ఎస్ఆర్ హోతటల్ పరిసర ప్రాంతంలో సోమవారం పరకాల ఏసీపీ శివరామయ్య, సీఐ బండారి కుమార్, సీఐ, ఎస్ఐ ప్రసాద్, మండల రైతుబంధు కో-ఆర్డినేటర్ ఎన్కతాళ్ళ రవీందర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గండు రామకృష్ణతో కలిసి స్థల పరిశీలన చేశారు. వాహనాల పార్కింగ్ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణపై పలు సూచనలు చేశారు. వివాహవిందు కార్యక్రమానికి వచ్చే వారికి ప్రయాణికు లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈస్థల పరిశీలనలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



మేయర్‌ను కలిసిన కమిషనర్

నవతెలంగాణ-వరంగల్

బల్దియా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన షేక్ రిజ్వాన్‌బాషా సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నగరంలో చేపట్ట బోయే, కొనసాగుతున్న అభివద్ధి కార్యక్రమాల గురించి ఇరువురు చర్చించారు. అనంతరం బల్దియా కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మితమవుతున్న పరిపాలన భవనాన్ని మేయర్, కమీషనర్‌లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



కమిషనర్ సారు సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-వరంగల్



నగరంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని బల్దియాకమిషనర్‌కు ప్రజలు ప్రజావాణిని పురస్కరించుకొని భారీగా తరలివచ్చి సమస్యలను తెలిపారు. సుమారు 2 నెలల నుండిపూర్తిస్థాయిలో కమిషనర్ లేక ప్రజలు ప్రజావాణికి వినతిపత్రాలు పలుమార్లు ఇచ్చినా ఎలాంటి సమస్య పరిష్కారంకాలేదని ప్రజల్లోఅనాసక్తి ఏర్పడినప్పటికీ ప్రస్తుతం పూర్తిస్థాయిలో కమిషనర్ బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజావాణిలో కమిషనర్ ఉంటారని తమ సమస్యలు విన్నవించేందుకు ప్రజలు బారులు తీరారు. ప్రజా సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని కమిషనర్ అధికారులకు ఆదేశాలిచ్చిన వెంటనే ప్రజలందరికీ భరోసా కలిగిందని పలువురు చర్చించుకుంటున్నారు.

కమిషనర్‌కు ఇచ్చిన కొన్ని వినతులు

బల్దియా ప్రజావాణి కార్యక్రమంలో వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్‌లోని కాలనీల్లో దాడులు చేస్తున్న కుక్కలు, కోతుల నుండి కాపాడాలని వరంగల్ పౌర స్పందన వేదిక అధ్యక్ష, ప్రధానకార్య దర్శులు కరేటి శంకర్‌రావు, నల్లెల్ల రాజయ్యలు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన నూతన కమిషనర్ పౌరస్పందనవేదిక చేసిన సూచనలను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. భద్రకాళి చెరువు కాలుష్యం కాకుండా చర్యలు చేపట్టాలని పర్యావరణ పరిరక్షకుడు కోరారు. వరంగల్ చౌరస్తాలోని విక్టరీ షాపింగ్ కాంప్లెక్స్‌లో కామన్ ప్లేస్ కింద ఉన్న దానిలో అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారని, వెంటనే అక్రమ నిర్మాణాలు ఆపాలని వినతి పత్రం అందజేశారు. 55వ డివిజన్ భీమారం మసీద్‌ముందు సైడ్‌కాలువలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. 38వ డివిజన్ ఖిలావరంగల్ మధ్యకోటలో రజకవీధిలో డ్రైనేజీలు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. 36 డివిజన్ చింతల్‌లోడ్రైనేజీ నిర్మించాలని వినతి పత్రం అందజేశారు.

తక్షణమే నగదు బదిలీ అమలు చేయాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-వరంగల్



గొల్లకురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా తక్షణమే నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావణ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నగరబోయిన సారంగం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 575 మంది డీడీలు కట్టి ఎనిమిది నెలలు అవుతుందని లబ్ధిదారుడు తనవాటా మూలధనం రూ.43750లు అప్పుతెచ్చి డీడీలు కట్టారని గొర్రెలుఎప్పుడు ఇస్తారో చెప్పకుండా డీడీలు కట్టించడం ఎంత వరకు సమంజమన్నారు, తక్షణమే డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీలో భాగంగా నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు, గొర్రెల పంపిణీ ఖచ్చితమైన తేదీని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏ,బి లిస్టులో పేరు లేని వారిని గుర్తించి సి-లిస్టు ప్రకటించి 18ఏళ్లు నిండినప్రతి ఒక్కరికి గొర్రెల పంపిణీలో భాగంగా నగదుబదిలీ చేయాలన్నారు, కులధ్రువీకరణ పత్రాలు సొసైటీ అధ్యక్షుడు సంతకం చేస్తే అనుమతి ఇవ్వాలన్నారు. 50 ఏళ్లు నిండిన గొల్లకురుమలకు రూ.3 వేల పింఛన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని, చదువుకున్న నిరుద్యోగులకు రూ.30 లక్షలతో గొర్రెల ఫామ్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుండే లింగస్వామి, చందు మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు పేర్ల రాజకుమార్, బొడ్డు రవి, జక్క రవి, మర్రి వెంకటేశ్వర్లు, కసరబోయిన రాజు, జక్క వెంకన్న, కొమ్ము రాజు, జంగిలి రాజు, చల్లా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాష్ట్ర కుటుంబసంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతమహంతి ఆదేశాల మేరకు నేడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్‌ని యంత్రణ నివారణ సంస్థ సంయుక్తంగా హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధితో చనిపోయిన వారి స్మృత్యర్థం అవగాహన కోసం కొవ్వొత్తుల సంస్మరణ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా హనుమ కొండ జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల హన్మకొండ నుండి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమకొండ వరకు నిర్వహించిన ర్యాలీనిప్రారంభించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వద్ద 2 నిముషాలు మౌనాన్ని పాటించి హెచ్ఐవి/ ఎయిడ్స్ తో చనిపోయిన వారికీ నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ వారిద్వారా రాష్ట్రమంతా అవగాహన మందులు లభించడం వలన నేడు రాష్ట్రం లో హెచ్ఐవి మరణాలను చాలావరకు తగ్గించి ఆరోగ్యావంతమైన జీవనాన్ని హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదనపు డిఎంహెచ్‌వో డాక్టర్ మదన్‌మోహన్‌రావు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర గణ నీయమైనదని పేర్కొన్నారు. టీఎస్ఏసీఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ నేడు హెచ్ఐవి తో జీవిస్తున్నవారికి ఆసరా పెన్షన్ ను అందించడమే కాకుండా మరెన్నో జీవనోపాధి పథకాలను వారికీ అందించి మెరుగైన జీవనాన్ని పొందడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యాకుబ్‌పాషా, జిల్లామాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో ప్రసాద్, లెప్రసీ డిహెచ్ఈఓ శ్రీనివాస్, హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది లక్నపల్లి రాజేష్, కమలాకర్ రమేష్, ఐసిటిసి కౌన్సిలర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, స్వచ్ఛంద సంస్థలు ఆర్డిఎంఎం, మారి వరంగల్, మారి భూపాలపల్లి, విహాన్ పాజిటివ్ నెట్వర్క్, వర్ద్ట్రా క్కర్స్, ఎల్ డబ్ల్యూ ఎస్, వై ఆర్ జి కేర్, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆశలు ఏఎన్ఎంలు మరియు తదితరులు పాల్గొన్నారు.

హరితహారానికి సిద్ధంగా ఉండాలి : ఎంపీవో

నవతెలంగాణ-నల్లబెల్లి



వ్యవసాయ భూముల్లో మొక్కల పెంపకంపై రైతులకు సోమవారం అవగాహన కల్పించిన ఎంపీఓ సూచన ప్రకాష్. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఎంపిఓ మాట్లాడుతూ వర్షాకాలం వస్తునందున హరితహారానికి మొక్కలను సిద్ధంచేసి హరితహారానికి సిద్ధంగా ఉంచాలని కార్యదర్శులకు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలోని హరితహారం మొక్కలు నాటే ప్రదేశాల ఎంపిక చేయాలని పేర్కొన్నారు. ముందుగా చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తమొక్కలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు వ్యవసాయ భూముల్లో మొక్కలు నాటే విధంగా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో నర్సరీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్, శ్రవణ్, కంప్యూటర్ ఆపరేటర్ మణికంఠ, మల్టీపర్పస్ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

31న బ్రాహ్మణ భవనం ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 31 బ్రాహ్మణ భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యమాన్ని ప్రతీ బ్రాహ్మణుడు విజయవంతం చేయాలని బ్రాహ్మణ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ పిలుపునిచ్చారు. హనుమకొండలో సోమవారం బ్రాహ్మణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం ఇచ్చిన హామీమేరకు 6 ఎకరాల స్థలంలో రూ.12 కోట్లతో నిర్మించిన భవనం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు నిమ్మదాసు గోపాల్ రావు, పేండం రాఘవరావు, శ్రీనివాసచారి, మారిగంటి వెంకటరమణ చారి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతమైన క్రీడాకారుల వెలికితీతకే 'సీఎంకప్'

క్రీడల్లో జిల్లాను ముందంజలో నిలపాలి

హనుమకొండనుజిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-హన్మకొండ

అన్నిరంగాలతోపాటు క్రీడారంగంలో హనుమకొండ జిల్లాను ముందంజలో నిలపాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆకాంక్షించారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సోమవారం జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లాస్థాయి సీఎంకప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఈ సీఎం కప్‌పోటీలు దోహదపడనున్నాయని చెప్పారు. జిల్లాలోని ఎంపీడీవోలు, మండల అధికారుల సహకారంతో మండలస్థాయి పోటీలు విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈస్ఫూర్తితో మూడు రోజుల పాటు జిల్లా కేంద్రంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ రాణించే క్రీడాకారులను ఈనెల 28 నుండి హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలో పాల్గొనే హనుమకొండ జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రస్థాయిలో హను మ కొండ క్రీడాకారులు అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలన్నారు.

వరంగల్ జెడ్పీచైర్ పర్సన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ ఏరంగంలో లేని విధంగా క్రీడల్లో రాణించే వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. అందుకు తానే ఉదాహరణనని తనను జెడ్పీ చైర్‌పర్సన్‌కన్నా మారథాన్ రన్నర్‌గా కేటీఆర్ సహా అందరూ ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నట్లు చెప్పారు. క్రీడల్లో రాణించే వారికి గతంలో కన్నా నేడు అనేక రకాల ప్రోత్సాహకాలు లభిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే టి.రాజయ్య మాట్లాడుతూ బాల్యం నుండి తనకు క్రీడలు అంటే ఎంతో ఆసక్తి అని వాటివల్లనే తానుమంచి క్రమశిక్షణతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోగలిగాన న్నారు. బాల్యంనుండే క్రీడల్లో భాగస్వాములు కావడంతో మానసిక దృఢత్వాన్ని అలవర్చుకునే అవకాశం ఉందన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములను క్రీడా స్ఫూర్తితో స్వీకరించి పోటీల్లో పాల్గొనేందుకు ప్రాధా న్యత నివ్వాలన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్‌ఖాన్ మాట్లాడుతూ సీఎంకప్ నిర్వహణకు సంబంధించి కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారుల బందం చేసిన కషి అభినందనీయమన్నారు. అధికారుల ప్రోత్సాహంతో మన జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలో ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించాలని చెప్పారు.

జిల్లా క్రీడలు, యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఈక్రీడల్లో దాదాపు 1500 మంది క్రీడాకారులు 18 క్రీడాంశాలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. పోటీల విజయవంత నిర్వహణకై జిల్లాలోని అన్ని శాఖలు కషి చేసినట్లు చెప్పారు. అనంతరం ముఖ్యఅతిథులు హ్యాండ్‌బాల్, కబడ్డీక్రీడలను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూఎంసి కమిషనర్ షేక్‌రిజ్వాన్‌భాష, జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో వాసుచంద్ర, డీఆర్డిఏ పీడీ ఆకవరం శ్రీనివాస్‌కుమార్, డీసీపీ బారి, ఏసీపీ శ్రీనివాస్, కిరణ్ కుమార్, బీఎండబ్ల్యూఓ శ్రీను, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్‌హై, జీఎం ఇండస్ట్రీస్ హరిప్రసాద్, క్రీడాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

తన బాల్య స్మృతులను స్మరించుకుంటూ ఎమ్మెల్యే రాజయ్య కబడ్డీ ఆడుతూ విశేషంగా అలరించారు. అద్భుతమైన కిక్‌లతో రైడింగ్ చేస్తూ సర్వత్రా ఉత్సాహపరిచారు. మరోవైపు గండ్ర జ్యోతి సైతం కబడ్డీ ఆడుతూ ఆకట్టుకున్నారు.

పారిశుధ్య నిర్వహణ సమర్ధవంతంగా జరగాలి

జీడబ్ల్యుఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

పారిశుధ్య నిర్వహణ సమర్ధవంతంగా జరగాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 46,47,48,50 డివిజన్లలో ఆకస్మికంగా పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరును కమిషనర్ పరిశీలించి పటిష్ట నిర్వహణకు పలు సూచనలు చేశారు. కమిషనర్ ముందుగా జిడబ్ల్యూఎంసీ లోని 50వ డివిజన్ జులైవాడ పారిశుధ్య కార్మికుల అటెండెన్స్ పాయింట్ వద్ద కార్మికుల బయోమెట్రిక్ అటెండెన్సు పరిశీలించారు. ఏ ప్రాంతం లోతట్టులో ఉందోఎక్కడ నీరు అధికంగా ఆగుతుందో, కార్మికులకే బాగా తెలుసున ని, వర్షాకాలం ప్రారంభం కాకముందే అనగా పక్షం రోజుల్లోగా పారిశుధ్య కార్మికులు ఆయా మురుగు కాలువల పూడికపూర్తిగా తీయాలన్నారు. కార్మిక శాఖ అధికారిని సంప్రదించి ఇ-శ్రామ్‌లో పారిశుధ్య కార్మికులందరినీ నమోదు చేయాలని, కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా కల్పించే ఇన్సూరెన్స్ అన్ని కల్పించేలా చూడాలని సీఎంహెచ్‌వోను ఆదేశించారు. 47వ డివిజన్ మడికొండ ప్రాంతాల్లో,48వ డివిజన్ దర్గా ఖాజీపేటలో పారిశుధ్య తీరును పరిశీలించి స్థానికులతో నేరుగా చెత్త తీసుకోవడానికి ప్రతిరోజు సిబ్బంది వస్తున్నా రా అని కమిషనర్ ఆరా తీశారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్త సేకరిస్తున్నారని స్థానికులు తెలపగా కమిషనర్ సంతృప్తి చెందారు. మార్గమధ్యలో దర్గా కా జీపే ట్ రోడ్ వద్ద స్వచ్‌ఆటో చెత్తసేకరణ నమోదు రిజి స్టర్‌ను పరిశీలించిమరింత పక్కాగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.

అనంతరం 46వ డివిజన్ రాంపూర్ డంపింగ్ యార్డ్‌ను కమిషనర్ పరిశీలించారు. డంపింగ్ యార్డ్ ప్రవేశం వద్ద చుట్టుప్రక్కల ఉన్న చెత్తను వెంటనే తొలగించి, ఆహ్లాదకర వాతావరణం ఉండేలా వచ్చదనం పెంచాలన్నారు.

డంపింగ్ యార్డ్‌కు వాహనాల ద్వారా తీసుకువచ్చే చెత్త నమోదు రిజిస్టర్లో చెత్త సేకరణ పరిమాణం, వాహన ట్రిప్పుల వివరాలను పరిశీలించారు. ప్రతి వాహనానికి జీపిఎస్ ఉండాలన్నారు.డంపింగ్ యార్డ్‌లో గల వే బ్రిడ్జ్ ను వెంటనే రిపేరు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,పడిపోయిన డంపింగ్‌యార్డ్ బోర్డ్‌తక్షణం ఏర్పాటు చేయాలన్నారు. టాయిలెట్స్‌లో నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. కమిషనర్ వెంట సీఎం హెచ్ఓ డాక్టర్‌రాజేష్, శానిటరీ సూపర్వైజర్ నరేందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు కరుణాకర్, అనిల్ తదితరులు ఉన్నారు.

చేనేతకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కొత్తవాడ చేనేత పరిశ్రమలు, సొసైటీలు సంయుక్తంగా తయారు చేసిన కార్పెట్స్, బెడ్‌షీట్‌ను తెలంగాణ ప్రభుత్వం ద్వారా రూ.10కోట్ల ఖరీదును సోమవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఎలుగం లీలావతి సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం ద్వారా నేడు రూ.10 కోట్ల చేనేత వస్త్రాలను ఖరీదుచేయడం జరిగిందని, మరో రూ.4కోట్ల ఖరీదును మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి పూర్తిచేస్తామన్నారు. ప్రతీమూడు నెలలకు ఒకసారి చేనేత ఖరీదు ద్వారా డబ్బులు అందించాలని వారు కోరారు. మంత్రి కేటీఆర్ విదేశాల నుండి వచ్చిన వెంటనే వారిని కలిసి వరంగల్ చేనేత కార్మికుల సమస్యలను వారి దగ్గరకు తీసుకొని పోతానని ఎమ్మెల్యే హామీఇచ్చారు. చేనేత కార్మికులను కాపాడుకునే జిమ్మేదారి తనదేనని ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, 23వ డివిజన్ ఇంచార్జ్ ఎలుగం సత్యనారాయణ, కార్పొరేటర్ కావటి కవిత, వివిధ డివిజన్ల అధ్యక్షులు, ఎలుగం చిన్న, కొమురయ్య, కొలిపాక మదనయ్య, వెంకటమల్లు, శ్రీనివాస్, చిన్న భద్రయ్య, మంచబత్తుల కుమారస్వామి, రాజేందర్, రమేష్, కూరపాటి సంపత్, పెద్ద భద్ర య్య, సాంబయ్య, ఓం ప్రకాష్, రమేష్ ,సారయ్య, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జనవిజ్ఞాన వేదిక పిల్లల వేసవి శిబిరం

నవతెలంగాణ-హన్మకొండ



జనవిజ్ఞాన వేదిక, ప్రభుత్వ అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల పిల్లల వేసవి శిబిరం ఆద్యాంతం జ్ఞానవినోద మేళవింపులతో ముగిసింది. సోమవారం ఆచార్య రాములు అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం పురస్కరించుకొని సదస్సు నిర్వహించారు. 'డార్విన్ పరిణామవాదం-నేటి అవసరం' అను అంశాన పర్యావరణ వేత్త ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ జీవులు నిలదొక్కుకునేందుకు అవసరమైన మార్పులను ప్రకృతి ఎంపిక చేసింది. అలా జీవవైవిధ్యం నెలకొని పరిణామం చెందడం సాధ్యమైంది. ఇలా డార్విన్ ఎన్నో రుజువులతో జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈ జీవితవాస్తవాన్ని మరుగుపరిచేలా పాఠ్యాంశాల్లో డార్విన్ సిద్ధాంతం తీసివేయాలని చేస్తున్న ఆలోచన సబబు కాదన్నారు. విశ్రాంత అటవీ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ వాస్తవానికి జీవవైవిధ్యం ప్రస్తుత జీవులకేకాదు రేపటి జీవుల మంచి భవిష్యత్తుకు ప్రకతి ఇచ్చిన గొప్ప వరం. అందుకే జీవవైవిధ్య నిలయాలైన అడవులను రక్షించడం, సుస్థిర అభివద్ధికి వనరులను న్యాయబద్ధంగా వాడుకొని జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడంలో అందరం సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈశిబిరంలో రమేష్, సురేష్, కుమారస్వామి, రాధాకష్ణ, భిక్షపతి, విషయ నిపుణులుగా వ్యవహరించారు. ఈశిక్షణా శిబిరాన్ని జెవీవీ జిల్లాప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, మురళీకష్ణ, వందనలు సమన్వయం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ క్విజ్ విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. జీవ పరిణామ సత్యాన్ని నిలబెడుతామని ప్రతిజ్ఞ చేశారు.జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించుకుందాం అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ధర్మ ప్రకాష్ రచించబడిన 'సుస్థిర పర్యావరణం' పుస్తకాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డీఈవోను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల ధర్నా



నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ జిల్లాలో ప్రైవేటు కార్పొరేట్ విద్య సంస్థలకు కొమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓను సస్పెండ్ చేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్‌లు డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ డీఈవో ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ, ఏబీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు సమ్మర్ క్యాంపుల పేరుతో విద్య సంస్థలు నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర లక్షల్లో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు ప్రభుత్వం సెలవులు ప్రకటించినప్ప టికీ పట్టించుకోకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా అధికారుల అండదండలతో నడుపుతున్నారన్నారు.

ఈ విషయంపై పలుమార్లు జిల్లా విద్యాశాఖ అధికారికి మండల విద్యాశాఖ అధికారికి చెప్పిన పట్టించుకోలేదన్నారు గతవారం రోజుల క్రితం నుండి ఏకశిల విద్యాసంస్థల దగ్గరికి వెళ్లి సమ్మర్ క్యాంపులను బహిష్కరించిన మళ్లీ సమ్మర్ క్యాంపులను నడుపుతున్నారన్నారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారికి విన్నవించి సమస్యను చెప్పిన కనీసం పాఠశాలకు వచ్చి ఏం జరుగుతుందో చూడలేదన్నారు. ఇంత జరగడానికి కారణం జిల్లాలో ఉన్నటు వంటి విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తూ వారికి అండదండగా ఉంటున్నారని విమిర్శంచారు. ఈ విషయంపై ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండానడుపుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేయా లన్నారు. అలాగే ఏకశిల విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేయాలని లేనిపక్షంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని వారుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బొట్ల నరేష్, గణేష్, కార్తీక్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

సీపీఎం జిల్లా నాయకురాలు రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఇల్లులేని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సీపీఎం వరంగల్ జిల్లా నాయకురాలు నళిగంటి రత్నమాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఖిలా వరంగల్ మండలం శివనగర్ ప్రాంతంలోని సర్వేనెంబర్ 321,331లోగల ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని పేదలను సమీకరించి సీపీఎంఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతారు. ఈసందర్భంగా రత్నమాల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన 58 జీవో ప్రకారం పేదలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిఎడల పేదలను సంఘటితపరిచి పెద్ద ఎత్తున ఉద్యమించి, తమ హక్కులను సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎంనాయకులు వలపదాసు దుర్గయ్య, సుతారి సారంగపాణి, ఆవుల ఉదయ్, వేణు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ (ఏనుమాముల) వ్యవసాయ మార్కెట్ లో సోమవారం రైతులకు, దాడువాయి, గుమస్తా లకు మార్కెట్ అధికారులు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వరంగల్ ఛాంబర్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గుమస్తాల సంఘం విజ్ఞప్తి మేరకు చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఎండల తీవ్రత దశ్య జూన్ 10వరకు వరంగల్ వ్యవసాయ మార్కెట్‌కుసెలవు ప్రకటించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయిలను కోరినట్లు తెలిపారు. ఎండల తీవ్రత కొంతమేరకైనా తగ్గించేవిధంగా చర్యలు చేపట్టాలని కోరగా, వారు వెంటనే స్పందించి రైతులకు కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లతో పాటు చల్లని నీరు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

అదేవిధంగా ఉదయం ఎనిమిది గంటలకల్లా కాంటాలు ప్రారంభించి క్రయవిక్రయాలు త్వరగా పూర్తయ్యేటట్లు చూడాలని కోరారు. మార్కెట్‌లోని పీహెచ్‌సీలో ఎండల తీవ్రతను తట్టుకునే విధంగా కావలసిన మెడి సిన్ అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్‌కామర్స్ ప్రతిని ధులు సాగర్ల శ్రీనివాస్, పల్లె సంపత్ ఉన్నతశ్రేణి కార్యదర్శి బివి రాహుల్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రసాద్‌రావు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు కాలేరు కరంచంద్, కంది రవీందర్‌రెడ్డి, గోలి రాజయ్య, గుమస్తాల సంఘం అధ్యక్షుడు ఇనుముల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంచాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంచాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. సోమవారం సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హసన్‌పర్తి రెవెన్యూ శివారు 106 సర్వే నెంబర్‌లోని 15-09 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆ భూమిని ఇంటి స్థలం లేని పేదలందరికీ పంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) లిబరేషన్‌పార్టీ ఆధ్వర్యంలో జెండాలు నాటుతున్నట్లు తెలిపారు. హసన్‌పర్తి రెవెన్యూ శివారు 106 సర్వేనెంబర్‌లోని 15-09 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జాదారులు ఆక్రమించుకున్నారని తెలిపారు. ఆక్రమణదారుల చేతిలో ఉన్న ఆ ప్రభుత్వ భూమిని రెవెన్యూ యంత్రాంగం స్వాధీనం చేసుకొని ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిచో సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో పేదలను సమీకరించి ఆ భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్ల స్థలాల పంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి, హనుమకొండ మండలాల కార్యదర్శులు గోల్కొండకుమార్, దామరిసుదర్శన్, జిల్లా కమిటీ సభ్యుడు మునుకుంట్ల లింగయ్య, డి.రమేష్, అశోక్, ప్రమీల, నిరుపేదలు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-వరంగల్

వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకి రైతు సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నెలరోజులైందని, కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు గడిచినప్పటికీ సక్రమంగా కాంటాలు జరగడంలేదని వారు కలెక్టర్‌కు విన్నవించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, ధాన్యం నింపడానికి గోనె సంచలు ఇవ్వడంలో, కనీస సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారు విమర్శించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం బస్తాల్లో నింపి, తూకంవేసిన తర్వాత అధికారిక రశీదు ఇవ్వకుండా సరాసరి మిల్లర్లవద్దకు పంపుతున్నారన్నారు. ట్రక్‌షీట్‌లు ఇవ్వడం లేదని నిర్వాహకులు మిల్లు యజమానులకు ముక్కై రైతుల ధాన్యం క్వింటాల్‌కు 10 కిలోల చొప్పున దోచుకుంటున్నారని కలెక్టర్‌కు ఆధారాలతో సహా అందజేశారు. జిల్లాలోని రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన తానికొండ రంగారావు, కోళ్ల చంద్రమోహన్, గాదె వెంకటయ్యలు 2016 క్వింటాళ్ల ధాన్యంను నక్కలపల్లిలోని సాయిసంతోషి ఇండస్ట్రీకి కాంటా పెట్టగా వారికి 210క్వింటాళ్లపై మాత్రమే రశీదు ఇచ్చారు. ఇంత జరుగుతున్నా పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ అధికారుల జాడలేదు. మిల్లర్ల దోపిడిని చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై పూర్తి విచారణ జరిపించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను వారు కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, అఖిల భారత రైతు సమైక్య జిల్లా అధ్యక్షులు ఎండి.ఇస్మాయిల్, తెలంగాణ రైతుసంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్‌లతోపాటు, బాధిత రైతులు ఉన్నారు.

బాధితులకు జెడ్పీ చైర్‌పర్సన్ భరోసా

ప్రభుత్వం నుండి సహాయం అందిస్తానని హామీ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని తహరాపూర్, పెద్దకోడపాక, ప్రగతి సింగారం గ్రామాలలో శనివారం రాత్రి ప్రకృతి సృష్టించిన గాలివాన బీభత్సంలో ఇండ్ల పైకప్పు రేకులు కోల్పోయిన నిర్వాసిత బాధిత కుటుంబాలకు వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి భరోసా ఇచ్చారు. సోమవారం ఆయా గ్రామాలలో పర్యటించి బాధిత కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలాచూస్తానని హామీ ఇచ్చారు. పెద్ద కొడపాక గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు సవ్వసి రమేష్ కుమారుడు తరుణ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి సందర్శించి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ వావీలాల వేణుగోపాలప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, తహశీల్దార్ చలమల్ల రాజు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన ఆలయ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును, చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర దేవస్థాన ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపికను అందించారు. ఇటీవల అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి స్వదేశానికి వచ్చిన సందర్భంగా ఆయన మంత్రిని కలిశారు. చిల్పూర్ ఆలయ అభివృద్ధికి సహకారాన్ని అందించాలని గతంలో కోరిన విధంగా, మరోమారు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఆలయ అభివృద్ధి కోసం త్వరలోనే సీఎంను కలిసి తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి చెప్పినట్లు తెలిపారు.


నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్‌పర్సన్ బిందునాయక్



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని బాల్య తండాలో సోమవారం భూక్యా రంగ్యా-అచ్చమ్మ కుమారుడి వివాహ వేడుకకు మహబూబాబాద్ జిల్లా జడ్పీ ఛైర్మన్ బిందు నాయక్ హాజరై నూతన వధూవరులు కిరణ్ నాయక్-కళావతిలకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, ఎంపిటిసి జర్పుల కవిత-శ్రీనివాస్, నాయకులు దేవోజి, బొడ బాలు, రాజు, గిరి నాయక్, రాము, శ్రీను, శ్రీకాంత్, సునీల్, కోటేశ్వరరావు, రాంబాబు, రమేష్, రమేష్, రుప్లా, లచ్చిరాం, శంకర్, లక్ష్మణ్, భద్రు, రమేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.


తరుగుతో కోత విధిస్తున్న మిల్లులను సీజ్ చేయాలి
సీపీఎం డిమాండ్



నవతెలంగాణ-జఫర్‌గడ్

తరుగు సాకుతో కోత విధిస్తున్న రైస్ మిల్లులను సీజ్ చేయాలని సీపీఎం తమ్మడపల్లి జి గ్రామ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో సీపీఎం బృందం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి గుండెబోయిన రాజు, రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య మాట్లాడుతూ అకాల వర్షాలు వడగండ్ల వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. చేతికి అందిన కొద్దిపాటి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు పూర్తిగా కొనుగోలు చేస్తామని చెబుతున్నప్పటికీ కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో కుప్పలుపోసి 25 రోజులు కావస్తున్న కాంటా చేసి ధాన్యాన్ని తరలించటలో అధికారులు సెంటర్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సెంటర్ నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరించి ధాన్యంను రైస్ మిల్లులకు త్వరితగతిన ఏలాంటి కోతలు విధించకుండా తరలించాలన్నారు. లేనిపక్షంలో రైతులను పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వడ్లకొండ సుధాకర్, గ్రామ నాయకులు వడ్లకొండ రాజు, వేల్పుల పెద్దరాములు, యాదగిరి, నక్క ఎల్లయ్య, నక్క తేజ, శ్యాము, వేణు, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ ఇంకుడు గుంత నిర్మించుకోవాలి
ఈజీఎస్ జాయింట్ కమిషనర్ రాజారావు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని, సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవనం పొందవచ్చని జిల్లా ఈజీఎస్ రూరల్ డెవలప్మెంట్ జాయింట్ కమీషనర్ రాజారావు అన్నారు. పరిసరాల పరిశుభ్రత ఈజీఎస్ పనుల నిర్వహణ పై చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సోమవారం మండలంలోని పెద్దమంగ్యా తండా, వెల్లికట్టె గ్రామాల్లో పర్యటించి సైడ్ డ్రైనేజీ, ఇంకుడు గుంతలు, స్మశాన వాటిక, నర్సరీ, పల్లె ప్రకృతి వనాలను జెడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఈజీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన పనులను పరిశీలించి ప్రతి ఒక్కటి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఇంటివద్ద ఇంకుడు గుంత నిర్మాణం చేసుకోవాలన్నారు. రానున్న సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమర్ధవంతంగా పనులు చేయాలని సూచించారు. అధికారులు పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలుతప్పవని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కమిషనర్ రాజారావును పెద్దమంగ్యాతండా సర్పంచ్ జాటో శారదా రమేష్, వెల్లికట్టే సర్పంచ్ పుష్పలీల శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్, ఎంపీఓ ఎండి గౌస్, ఏపీవో పార్థసారథి, పంచాయతీ కార్యదర్శులు రమేష్, నీరజ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దళిత కాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించాలి



నవతెలంగాణ-గార్ల


మండలంలోని మద్దివంచ గ్రామం దళిత కాలనిలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ మహిళలు సోమవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. కాలనీలో ఉన్న చేతి పంపు మరమ్మత్తులకు గురై చాలా కాలం అవుతుందని పంచాయతీ అధ్వర్యంలో మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు పట్టించుకొని నీటి సమస్యను పరిష్కరించాలని లేని యెడల గ్రామస్థులతో కలిసి ఎంపిడివో కార్యాలయాన్ని ముట్టిడిస్తామని హెచ్చరించారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో డి.స్వరూప, యం.మరియమ్మ, టి.సుమలత, ఎల్లమ్మ, బి.ఉషా, యం.గౌతమి, నాగమణి, భాగ్యమ్మ, యల్లమ్మ, రాంబాబు, బి.శ్రీనివాస్, టి.పుల్లయ్యలు పాల్గొన్నారు. ఈ విషయమై మద్దివంచ సర్పంచ్ కుసిని బాబురావును వివరణ అడగగా మిషన్ భగీరథ నీటి పైపులైన్ మరమ్మత్తులు కారణంగా రెండు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు రాక పోవడం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా సోమవారం ఉదయం ఒక్క పూట మాత్రమే పంచాయతీ నుండి నీటి సరఫరా చేయలేదని, నీటి సమస్య లేకుండా చేస్తామని చెప్పారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్ట్ - సొత్తు స్వాధీనం

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను అరెస్ట్ చేసి 5,50,000/- రూపాయల విలువగల సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బి.బాలాజీ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడిన అలవాటుపడిన నేరస్తుడు ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం మాదారంకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పూనెం రాజు గతంలో బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి తిరిగి డిసెంబర్-2022లో జైలు నుండి విడుదలై తిరిగి బయ్యారం, కామేపల్లి, ఇల్లందు, చుంచుపల్లి,ఏన్కూర్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి అట్టి డబ్బులతో జల్సాలు చేయాలనే ఉద్దేశంతో తాళం వేసి ఉన్న ఇండ్లు టార్గెట్‌గా పెట్టుకొని పట్టపగలు ఒంటరిగా దొంగతనాలు చేసి, ఆ విధంగా బయ్యారం మండలంలోని గ్రామాలలో దొంగతనాలు చేసినట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకొని అతని వద్ద నుండి 5,50,000/- విలువైన దొంగిలించిన సొత్తు స్వాధీన పరుచుకోవడం జరిగిందని తెలిపారు.


గ్రామపంచాయతీ బావి ఖబ్జా
అధికార పార్టీ అండదండలతో బీఆర్ఎస్ నాయకుని ఆగడాలు



నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామపంచాయతీ త్రాగునీటి వనరులను రక్షించాల్సిన అధికార ఘనం, భూ అక్రమాలకు పాల్పడుతున్న చోటా, మోటా నాయకులకి అండగా ఉంటున్న సంఘటన రాజోలు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ పరిణామాన్ని వ్యతిరేకిస్తూ అక్రమణ గురైన బావిని గ్రామపంచాయతీ తిరిగి స్వాధీనం చేసుకోవాలని సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు ఉమ్మడిగా డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్‌కు వినతి పత్రం అందజేశారు. రాజోలు గ్రామ సీపీఎం కార్యదర్శి నాళం వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్మ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం కురవి మండలం రాజోలు గ్రామ పంచాయతీ పరిధిలోని నాగుల చెరువులో రామారావు సర్పంచ్‌గా కొనసాగుతున్న కాలంలో గ్రామ త్రాగు నీటి అవసరాల నిమిత్తం నాగుల చెరువు భూమిలో లక్షల రూపాయల జీపీ నిధులతో బావిని తవ్వించడం జరిగింది. ప్రస్తుతం మిషన్ భగీరథ కారణంగా ఆ బావి నిరుపయోగంగా ఉంది. ఇదే అదునుగా భావించిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన కలకోట రాము బావిని ఆక్రమించుకోవడం జరిగింది. ఇట్టి ఆక్రమణల పై గ్రామ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్కే మల్సూర్, రాయల మనోహర్, బస్వ అబ్బయ్య, గౌని రమేష్, పాశంవెంకన్న, కాంగ్రెస్ నాయకులు బందెల సంజీవరెడ్డి, సూరం మల్లారెడ్డి, గుంటుక వెంకటేశం, ఎన్.శంకర్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఎంపీటీసీ



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని జగ్గు తండా గ్రామానికి చెందిన ఎల్లబోయిన కృష్ణ-కవిత కుమార్తె జ్ఞానాంబికా వోణిల కట్టు వేడుకకు ఎంపీటీసీ తమ్మిశెట్టి కుమారి, బీఆర్ఎస్ మండల నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అదే గ్రామానికి చెందిన కురియాల చంద్రయ్య కుమార్తెల వోణిల కట్టు వేడుకకు హాజరై చిన్నారులకు వారి ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్ రమేష్, పల్లా నాగిరెడ్డి, బీసు మహేష్, బొల్లి వెంకటకృష్ణ, మేకల హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికోద్యమా వేగుచుక్క పర్స సత్యనారాయణ
సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న





నవతెలంగాణ-జనగామ

కార్మికోద్యమా వేగుచుక్క కామ్రేడ్ పర్స సత్యనారాయణ అని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు కొనియాడారు. సోమవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ పర్సా సత్యనారాయణ 8వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా రాపర్తి రాజు మాట్లాడుతూ తను మరణించేంతవరకు తన జీవితకాలమంతా కార్మిక హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అనేక కార్మిక ఉద్యమాలను నిర్మించిన మహనీయుడు వర్స సత్యనారాయణ అని అన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని నిజాం నిరంకుశ పాలన వ్యతిరేకంగా భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన యోధుడన్నారు. నేటి తరానికి ఎంతో ఆదర్శంమైనా కార్మిక నేత అని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులుగా పని చేశారని కార్మిక ఉద్యమాలను ఎలా నడపాలో కార్మికుల హక్కుల కోసం ఎలా పోరాడాలో పర్సా జీవితమే నిదర్శనం అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులకు అనుకూలంగా ఉన్నటువంటి చట్టాలను కాపాడుకునేందుకు కామ్రేడ్ పర్స స్పూర్తితో సమరశీల కార్మిక ఉద్యమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు తాండ్ర ఆనందం,నాయకులు కళ్యాణం లింగం, మల్లేష్ రాజ్,బుచ్చిరెడ్డి, యాకంరెడ్డి నరసింహులు, కుమార్, చెన్నయ్య, బీ.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : కార్మిక ఉద్యమాలనే తన ఊపిరిగా మార్చుకున్న మహోన్నత నేత పర్స సత్యనారాయణ అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో పర్స సత్యనారాయణ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి సీఐటీయూ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రజెండాకే వన్నెతెచ్చిన మహనీయుడని, సింగరేణి కార్మికులకు అండగా నిలిచి పోరాటం చేసిన గొప్ప నాయకుడన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్య తిరేక విధానాలను నిరసిస్తూ ప్రజాస్వామిక వర్గ సమాఖ్య సమరశీల పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తోటరాజు, చిలువేరు రామచంద్రం, గుండె సమ్మయ్య, గడ్డం యాకయ్య, గంపల కుమార్, గాయపాక ఎల్లయ్య, ఎండి కుంష, అబ్బాస్ పాల్గొన్నారు.

నా చితి భస్మం నియోజకవర్గ చెరువుల్లోనే కలపాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-జనగామ

చివరి వరకు జనగామ గడ్డలోనే ఉంటానని తన చితిభస్మం జనగామ నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లో కలపాలని స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆపార్టీ కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన తుది శ్వాస వరకు జనగామ నియోజకవర్గ ప్రజల కోసం సేవ చేస్తానని అన్నారు.జనగామ నియోజకవర్గ ప్రజలకు ఇప్పటివరకు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించారని అందుకు వారికి ఎల్లవేళలా కృతజ్ఞుడిని అన్నారు. టిఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ త్వరలో నిర్వహించే శాసనసభ ఎన్నికలకు జనగామ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ టికెట్ తనకే వస్తుందన్నారు. కెసిఆర్ ఆదేశాల మేరకు తాను పార్టీలో పనిచేస్తున్నానని చెప్పుకొచ్చారు. ఎప్పటికీ ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తున్నాను అన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధిని ఆ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తీసుకువెళ్లి ప్రచారం చేయాలన్నారు. ఇప్పటివరకు కేంద్రంలోగానీ, రాష్ట్రంలో గానీ బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. విభజన హామీలను బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు.బిజెపి కాంగ్రెస్ పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. రాబోయే ఎన్నికలకు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గడపగడపకు తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జనగామ నియోజకవర్గ కోఆర్డినేటర్ సంపత్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పి.జమున, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు బండ పద్మ, పాండు, కర్రె శ్రీను, అనిత, స్వరూప,తాళ్ల సురేష్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, ఆనందం, లక్ష్మణ్ పాల్గొన్నారు.


అంకిత భావంతో పనిచేస్తున్న నాయకులకు అభివందనం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

విశ్వాసంతో తన వెంటే నడుస్తూ, ప్రభుత్వ, పార్టీ కార్యకలాపాల్లో అంకిత భావంతో పనిచేస్తున్న నాయకులకు అభివందనమని, ప్రతీ కార్యకర్తను తనంతటివాడిగా చేస్తానని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్, స్టేషన్‌ఘనపూర్ జెడ్పీటీసీ మారపాక రవి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ, అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి, ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను కేసీఆర్ విధేయత చూపితే, వీర విధేయుడుగా రవి తన వెంబడే నాయకుల్లో ప్రముఖుడన్నారు. విధేయతను చాటుతూ మరో మారు గెలుపు కోసం పని చేద్దామని, పారిశుధ్య కార్మికులకు తగు గౌరవమిస్తూ సన్మానించడం గొప్ప విషయమన్నారు. గతంలో మినీ డైరీ పథకాన్ని దిగ్విజయం చేశాడని, కాగా దళిత బంధు జిల్లా కమిటీలో కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. దళిత బంధు నియమ నిబంధనలు వచ్చాయని, హుజురాబాద్ తరహాలో ప్రతీ దళిత కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా అన్ని నియోజక వర్గాల్లో ఇచ్చే క్రమంలో దళిత వ్యతిరేక ప్రభుత్వమైన బీజేపి అడ్డుపడి, అభివృద్ధిని ఓర్వలేక పెట్టుబడులకు అనువైన రాష్ట్రమైనప్పటికీ అక్కసుతో వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. సోషల్ మీడియా వేదికగా దళితుల్లో గందరగోళం చేస్తున్నారని, ఖబర్దార్... దళితుల జోలికి వేస్తే ఊరుకోబోనని హెచ్చరించారు. నియోజక వర్గంలోని దళితులందరినీ లక్షాధికారులను చేస్తానన్నారు. జెడ్పీటీసీ రవి మాట్లాడుతూ ఎన్నో కష్టాలు, ఒడిదొడుకులు ఎదుర్కొని ఈ స్థాయిలో ఉన్న రాజన్నకు, శిష్యుడిగా జిల్లా నాయకత్వంలో సముచిత స్థానం కల్పించిన తనకుజీవితాంతం ఋణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కో ఆర్డినేటర్ ఆకుల కుమార్, ఎంపిపి కందుల రేఖాగట్టయ్య, ఏఎంసి ఛైర్మన్ గుజ్జరి రాజు, చిల్పూర్ గుట్ట ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఎంపీపీ సుదర్శన్, మహేందర్ రెడ్డి, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపీటీసీ దయాకర్, గుర్రం రాజు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ చల్లా చందర్ రెడ్డి, డైరెక్టర్లు సరిత, ప్రచార కార్యదర్శి మోటం ప్రభాకర్, కోల హరిక్రిష్ణ, కలకోల నరేందర్, గుండె మల్లేష్, అశోక్, గాదె రాజు, కుమార్, అనిల్, వినయ్ పాల్గొన్నారు.


ధాన్యం తరలింపులో నిర్వాహకులు విఫలం
కొనుగోలు కేంద్రాల్లో వసతుల కరువు - రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న



నవతెలంగాణ-నెల్లికుదురు

రైతాంగం ఆరు కాలం కష్టంచి పెట్టుబడి పెట్టి పండించిన పంట దాన్య కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే సమయంలో నిర్వహకుల నిర్లక్ష్యంతో లారీలు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నర్సింలగూడెం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న రైతులు అనగాళ్ల వెంకన్న మద్దిలేని వెంకన్న రామ్ నరసయ్య వెంకన్న అన్నారు. మండలంలోని నెల్లికుదురు మహబూబాద్ ప్రధాన రహదారి అయినా నర్సిహుల గూడెం స్టేజి వద్ద 100 మంది రైతులు రోడ్డుపై వరి ధాన్యాన్ని పోసి తగలబెట్టే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించి రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న రైతులతో కలిసి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం శ్రీరామగిరి పరిధిలోని నర్సిల్లగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల వరి ధాన్యాన్ని తీసుకొచ్చి 20 రోజులు గడుస్తున్నప్పటికీ ఆ సెంటర్ నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం పూర్తి స్థాయిలో ఆరి ఉండాల్సిన అంత తేమ శాతం ఉన్నప్పటికీ కాంటాలు రోజువారీగా నిర్వహించడం లేదన్నారు. కాంటాలు పెట్టి పది రోజులు కావాల్సినపటికి లారీలు రావట్లేదని కాంటాలు నిర్వహించిన ధాన్యాన్ని లారీలు పిలిపించి తరలించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. మళ్ళీ వర్షాలు వచ్చే పరిస్థితి నెలకొన్నదని ధాన్యం తడిసి ముద్ద అయితే మీరే బాధ్యత వహించాలని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ప్రధాన రహదారిపై ఆ సెంటర్ సంబంధించిన రైతులు మా ధాన్యం తరలించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని నిర్వాహకులను నిలదీశారు. ఇప్పటికైనా లారీలను రప్పించి ఇక్కడ ఉన్నటువంటి ధాన్యాన్ని తక్షణమే తరలించేందుకు అధికారులు ప్రజాప్రతిని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై నిరసన కార్యక్రమాన్ని తెలియడంతో వచ్చి పోయే వాహనాలు పెద్ద మొత్తంలో ఆగిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని నిరసన కార్యక్రమాన్ని చేస్తున్న రైతుల విషయాలు అడిగి వారిని శాంతింప చేసి నిరసన కార్యక్రమాన్ని విరివింప చేశారు. రైతులతో కలిసి శ్రీరామగిరి పిఎస్సీఎస్ ఛైర్మన్ గుండా వెంకన్న, డైరెక్టర్ తండా నరసయ్యలను రైతులను ఎందుకు ఇబ్బందులకు చేస్తున్నారని, రైతులు మా పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు చేస్తున్నారని దీనికి ఎవరు ఇన్చార్జి అని తెలుసుకొని వారి సమస్యలను పట్ల సివిల్ సప్లై డిఎంకి ఫోన్ చేసి ఇక ధాన్యాన్ని తరలించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఫోన్లో మాట్లాడి ఈ సెంటర్‌కి లారీలు వచ్చే విధంగా కృషి చేయాలని రైతులతో కలిసి మాట్లాడినట్లు తెలిపారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఫోన్లో రైతులతో మాట్లాడుతూ రైతు ఎవరు కూడా ఇబ్బందుల పాలు చేయవద్దని ధాన్యాన్ని తరలించాలని సంబంధిత మంత్రి గంగుల కమలాకర్ రావు జిల్లా కలెక్టర్ శశాంక్‌తో ఫోన్లో మాట్లాడుతూ ఇక్కడ రైతుల ఎవరు కూడా ఇబ్బంది పెట్టకూడదు. ఈ సెంటర్‌కు లారీలు పంపించాలని మాట్లాడి రైతులను సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. రైతులు మాకు తాగడానికి నీరు నైట్ పూట వాచ్మెన్ ఏర్పాటు చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని, కాంటాలు అయినా వెంటనే లారీలలో మిల్లర్లకు తరలించే ఏర్పాటు చేయాలన్నారు. మాకు లారీలు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని రైతులకు తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతుల ఆందోళన



నవతెలంగాణ-దంతాలపల్లి

రోజులు గడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని మండలంలోని రామవరం గ్రామంలో సోమవారం రైతులు రోడ్డుపై వరి ధాన్యం పోసి ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న రెడ్యానాయక్ గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకుని తొర్రూర్‌లోని ఓ రైస్ మిల్‌కి రైతులు ధాన్యాన్ని తరలిస్తే ఒక లోడ్‌కి 15 నుంచి 20 వేల రూపాయలు ఇస్తేనే దిగుమతి చేస్తామని మిల్లు యజమానులు తెలిపినట్టు రైతులు వాపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహబూబాద్ కలెక్టర్‌కి ఫోన్ చేసి విషయం చెప్పడంతో త్వరలోనే మిల్లు పై చర్యలు తీసుకొని రైతులు చెల్లించిన రూపాయలు ఇప్పిస్తానని చెప్పారని ఆయన తెలిపారు. దీంతో రైతులు శాంతించారు. దంతాలపల్లి మండల కేంద్రంలో బీసీ కాలనీలో గత కొన్ని రోజుల నుంచి త్రాగునీరు రావట్లేదని మహిళలు ఆరోపించారు. సమస్యని అధికారులు పరిష్కరించాలని కోరడం జరిగింది. అనంతరం ఆయన గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనకే ప్రజల ఓటు వేయాలని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ సంపేట రాము గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వల్లాద్రి మల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు,యువజన నాయకులు కిషోర్, సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలు పారదర్శకంగా చేపట్టాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ధాన్యం కొనుగోలు పారదర్శకంగా చేపట్టాలని మండల స్పెషలాఫీసర్ రామాచారి అన్నారు. చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మీనాక్షి రైస్ మిల్లు తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లర్లు అవలంభిస్తున్న తీరును, వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విమల, ఏపీఎం రమేష్ కాంట్రాక్టర్ రాజు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి
బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని పోచంపల్లి గ్రామంలో ఈ నెల 26 జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, శ్రీరామ్ సంజయ్ కుమార్ కోరారు. సోమవారం గ్రామంలో కొనసాగుతున్న ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను వారు నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గంట్లకుంట, పోచంపల్లి, అవుతాపురం ఎంపీటీసీల పరిధిలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పాలకుర్తి యాదగిరి రావు, దుంపల సమ్మయ్య, సుధాగాని మనోహర్, మాజీ సర్పంచ్ విశ్వనాథుల జ్ఞానేశ్వరచారి, సర్పంచ్లు చింతల భాస్కర్, ధరావత్ రాజేందర్, గుగులోత్ పటేల్ నాయక్, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, గంట్లకుంట రైతు కోఆర్డినేటర్ ఈరెంటి శ్రీనివాస్, పడమటి తండా పార్టీ అధ్యక్షురాలు ధరావత్ బుజ్జమ్మ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధరావత్ రమేష్, మండల నాయకులు గుగులోత్ పంతులు, ధరావత్ గణేష్, భూక్యా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


ఐఎన్టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నీలం ఐలేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



విద్యుత్ రంగ సంస్థలో అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్టీయూసీ 327 రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా నీలం ఐలేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో విద్యుత్ రంగ కార్మికుల కోసం అనునిత్యం పనిచేస్తూ, క్రియాశీల పాత్ర పోషించిన తనకు ఈ అవకాశం ఇచ్చినందుకు తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. తన నియామకానికి సహకరించిన సంఘ రాష్ట్ర బాధ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 1993లో విద్యుత్ శాఖలోచేరి డివిజన్‌అధ్యక్షుడిగా, 1998 జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, 2022లో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడుగా, ఆ తర్వాత రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శిగా మూడుసార్లు జిల్లా అధ్యక్షుడుగా, రాష్ట్ర స్థాయి పదవుల్లో పనిచేసినట్లు వివరించారు. ఐలేష్ ఎన్నిక పట్ల సహచరఉద్యోగులు, సంఘం నాయకులు అభినందించారు. వీరిలో కంపనీ వైస్ ప్రెసిడెంట్ పెద్ది రెడ్డి, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, రాజ్ కుమార్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.శ్రీధర్, సీనియర్ నాయకులు పొన్నం బిక్షపతి, ఆనంద్, గబ్బెట సుధాకర్, నర్సింహ రెడ్డి, ఫయాజ్, ఐలయ్య, రంజిత్ కుమార్, అన్వర్ పాషా, క్రిష్ణంరాజు, సాంబరాజు, యుగేందర్, రాము, తదితరులు పాల్గొన్నారు.


మనస్థాపంతో ఉరేసుకొని సుతారీ మేస్త్రి మృతి



నవతెలంగాణ-గార్ల

ప్రేమించిన ప్రియురాలుతో పెళ్ళి జరగడం లేదని మనస్థాపంతో ఉరి వేసుకొని సుతారీ మేస్త్రి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని అంజనేయ స్వామి ఆలయం బజార్‌కు చెందిన బానాల వెంకటేష్(25) అనే యువకుడు సుతారీ మేస్త్రిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వెంకటేష్ గత కొంత కాలంగా ఓ వివాహితను ప్రేమిస్తున్నాడు. ప్రేమించిన వివాహితతో పెళ్ళికి ఇంట్లో వారు ఒప్పుకోక పోవడంతో మనస్తాపంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందాడు. వెంకటేష్ మృతితో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న ఎస్సై బానోత్ వెంకన్న ఘటన స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంకటేష్ తండ్రి శ్రీనివాసాచారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గడ్డి వాము దగ్ధం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో పమాదవశాత్తు నిప్పంటుకొని గడ్డివాము దగ్ధమైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మగోని ఐలయ్య గత మూడు రోజుల క్రితం తన రెండెకరాల వరిగడ్డిని అంతా బేలర్ (వరి కట్ట చుట్టే యంత్రం) సాయంతో కట్టలుగా కట్టి, గడ్డి వాము నేర్పాడు. ఒక్కసారిగా గడ్డివాములో మంటలు రావడం స్థానికులు గమనించి, రైతు ఐలయ్యకు సమాచారమివ్వగా అప్పటికే పూర్తిగా నిప్పంటుకుని గడ్డి పూర్తిగా కాలిపోయింది. గుర్తుతెలియని వ్యక్తుల పనై ఉంటుందని రైతు వాపోయారు.

అఖిల భారత ఆదివాసీ జాతీయ కమిటీ సభ్యులుగా సక్రు




నవతెలంగాణ-గార్ల

అఖిల భారత ఆదివాసీ జాతీయ కమిటీ సభ్యునిగా మండలానికి చెందిన గుగులోత్ సక్రు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 21న విశాఖపట్నంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో (బిర్సా ముండా హాల్)లో జరిగిన అఖిలభారత ఆదివాసీల సదస్సులో ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా సక్రు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల పరిరక్షణకు వారి అభివృద్ధి కోసం ఆదివాసీలను ఏకం చేసి పోరాడతామని అన్నారు. అడవులు ఆదివాసీల సొత్తు అని అడవులు, సహజ వనరుల సంపదలను కార్పొరేట్ శక్తులు దోపిడీ చేసేందుకు చేస్తున్న కుట్రలను ఆదివాసీలతో కలిసి పోరాటాల ద్వారా ప్రతిఘటిస్తామని అన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన సౌమ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని వడిచర్ల గ్రామానికి చెందిన గండి సౌమ్య జాతీయ స్థాయికి సెలెక్ట్ కావడం జరిగిందని షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. ఈనెల 5న నారాయణపేట జిల్లా మక్తల్‌లో జరిగినటువంటి షూటింగ్‌బాల్ రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభను కనబర్చి వీరు ఈ నెల 25 నుండి 28 వరకు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరగబోయే జాతీయ స్థాయిలో పాల్గొంటారు. సెలక్షన్ పట్ల జనగామ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఛైర్మన్ యుగేందర్‌రెడ్డి, అధ్యక్షులు మంద రమేష్, ఉపాధ్యక్షులు పురామని రజాక్, బొజ్జపల్లి సుభాష్ , భూక్యా సుధాకర్ నాయక్, పీఈటీలు సుధాకర్, రాజు, సఫర్, దిలీప్‌లను అభినందించారు.

జిల్లాలో పల్లె వైద్యుల నియామాకం



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ జిల్లాలో పల్లెవైద్యుల ద్వారా ప్రజలకు పటిష్టమైన ఆరోగ్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసారం సోమవారం వరంగల్ జిల్లాలో 20మంది పల్లె వైద్యుల నియామకాల్లో 42 మందిని ఇంటర్వ్యూకి పిలిచి రోస్టర్ ద్వారా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే అధ్యక్షతన 20మందిని ఎంపికచేశారు. ఈ కార్యక్రమములో డీఎంహెచ్‌వో డాక్టర్ కే.వెంకటరమణ మాట్లాడుతూ పల్లె వైద్యుల ద్వారా ప్రజలకు వైద్యము అందుబాటులో ఉంటుందని తెలిపినారు. గౌరవ సభ్యులు డిసిహెచ్ఎస్ సూపరిండెంట్ డాక్టర్ గోపాల్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ భాగ్యలక్ష్మి, వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము సూపరిండెండెంట్ చంద్రకళ, సీనియర్ అసిస్టెంట్స్ త్రివేణి, రజినీకాంత్, పత్వీ తదితరులు పాల్గొన్నారు.

బిట్స్ యజమాన్యంపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని కాశిబుగ్గ ప్రాంతంలో బిట్స్ పేరుతో ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యంపై సోమవారం ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్‌బీ) నాయకులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఏఐఎస్‌బీ వరంగల్ జిల్లా కన్వీనర్ రోహిత్ మాట్లాడుతూ కాశిబుగ్గ ప్రాంతంలో అస్మిక, బీవీకే పేరుపై పాఠశాల పర్మిషన్ తెచ్చుకొని కార్పొరేట్ విద్యా సంస్థ అయిన బిట్స్ పేరుతో పాఠశాల యాజమాన్యం విద్యార్థుల నుండి లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేస్తుందని మండిపడ్డారు. ఇట్టి విషయాన్ని గుర్తించిన తమ సంఘం మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయగా, వారు స్పందించి తక్షణమే పేరు మార్చవలసిందిగా పాఠశాల యాజమాన్యాన్ని ఆదేశించడంతో పాఠశాల పేరును మార్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు నగరంలోని ప్రైవేట్ పాఠశాలలపై దష్టి సారించి తనిఖీలు నిర్వహించాలని కోరారు.

భీమారంలో కబడ్డీ సమ్మర్ క్యాంపు ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్‌లోని భీమారం గవర్నమెంట్ హైస్కూల్లో కబడ్డీ జిల్లా జాయింట్ సెక్రటరీ గడ్డం రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడాకారులకు సమ్మర్ క్యాంపు సందర్భంగా హసన్‌పర్తి మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రతిభ గల క్రీడాకారులను సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేసి క్రీడాకారులకు కోచింగ్ ఇచ్చి ప్రోత్సహించినట్లు ముఖ్యఅతిథిగా హాజరైన రైతుబంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీబాబు తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొండపాలక దేవరాజ్, రాయకంటి సుభాష్, ట్రెజరర్ పల్లపు కిషన్, సభ్యులు సంగాల హోంగార్డ్‌రాజు, కబడ్డీ సీనియర్ క్రీడాకారులు జక్కుల ఆర్టీసీ రాజు, సంగాల కర్ణాకర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మామిడి హరికష్ణకు జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికష్ణ తండ్రి డాక్టర్ సుదర్శన్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. సోమవారం వరంగల్ జిల్లా జెడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి సందర్శించి సుదర్శన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, స్థానిక సర్పంచ్ కందకట్ల రవి, ఉప సర్పంచ్ సుమన్, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, నాయకులు రాజేందర్ పాల్గొన్నారు. అనంతరం ప్రగతిసింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త, గీత కార్మికుడు బొల్లం అశోక్ గాలి దుమార బీభత్సానికి చెట్టు మీదపడి మరణించగా జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి సందర్శించి అశోక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నగదు ఆర్థికసాయం అందించి, పార్టీ నుండి సహాయం అందేలా చూస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆమె వెంట నాయకులు ఆదిరెడ్డి పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

పంటను కాపాడుకున్న రైతు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని హుస్సేన్‌పల్లి గ్రామానికి చెందిన గుజ్జుల సాంబశివరావుకు చెందిన మొక్కజొన్న చేను అగ్నికి ఆహుతయ్యే ప్రమాదం నుండి బయటపడింది. వివరాల్లోకి వెళితే హుస్సేన్‌పల్లి గ్రామానికి చెందిన సాంబశివరావు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ ఏడాది మొక్కజొన్న పంటసాగు చేయగా, పంట చేతికి వచ్చే సమయం ఆసన్నమైంది. మొక్కజొన్న చేనుపై నుండి వెళ్లే 11కేవీ విద్యుత్ వైర్లు రోడ్డుకు ఉండే ట్రాన్స్‌ఫార్మర్ సప్లైకి వెళ్తుంది. ఎండలకు విద్యుత్ తీగలు వేడికి మంటలు మొక్కజొన్న చేనుపై పడడంతో చేనుకు మంటలు అంటుకున్నాయి. పొగ రావడంతో అటు వైపుగా వస్తున్న వేణు చూసి మొక్కజొన్నచేను కాలుతుందని రైతుకు సమాచారం ఇవ్వగా, హుటాహుటిన వెళ్లి ఇరుగుపొరుగు రైతులతో కలిసివెళ్లి మంటలనుఆర్పివేసి పెను ప్రమాదం జరగకుండా చూశారు. ఒక్క వేళ మంటలను గమనించకుంటే మొక్కజొన్న చేనులు మొత్తం అగ్నికి ఆహుతి అయి రూ.లక్షలలో నష్టం జరిగేదని రైతు వాపోయారు. కొద్ది మేరలో పంట నష్టం జరిగినప్పటికీ, మంటలు పూర్తిస్థాయిలో అదుపులోకి రావడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



నవతెలంగాణ-నడికూడ

హన్మకొండలోని జేఎన్ఎస్ గ్రౌండ్‌లో జరుగుతున్న క్రీడలలో పాల్గొంటున్న నడికూడ మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులకు ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, నడికూడ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), వైస్‌ఎంపీపీ చందా కుమారస్వామి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తిప్పర్తి సాంబశివరెడ్డి ఆటదుస్తులు అందజేసి శుభాకాంక్షలు తెలిపి ఆటలలో విజయం సాధించి మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. అనంతరం పరకాల ఏసీపీ శివరామయ్య, సీఐ కిషన్, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి, దళిత బంధు మండల కో ఆర్డినేటర్ కోడెపాక కరుణాకర్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు శివాలయం ప్రారంభోత్సవం



నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి (శివాలయం) అన్నిహంగులతో ముస్తాబయి నేడు వేద మంత్రాలతో ప్రారంభించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతల సహకారంతో ఆర్యవైశ్య సంఘం, గ్రామ అభివృద్ధి కమిటీ పెద్దలు ముందుకు వచ్చి నిర్మాణాన్ని పూర్తిచేసి ఎంతో వైభవంగా నేడు ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల ప్రజలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మన గుడి ప్రారంభోత్సవాన్ని నిర్వహించాలని కమిటీ సభ్యులు తెలిపారు.

సొసైటీ డైరెక్టర్‌కు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామ సొసైటీ డైరెక్టర్ దగ్గు సంతోష్(గాంధి) తల్లి దగ్గు సరోజన మతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం పరామర్శించి సంతాపం తెలిపారు. సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు సమన్వయ కమిటీ మెంబర్లు, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడా రంగాల్లో రాణించాలని సిఐ బండారికుమార్ అన్నారు. ఇటీవల సీఎం కప్ క్రీడల్లో భాగంగా మండలస్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు సోమవారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన అంద్రూ విశ్వేశ్వర్ రెడ్డి(మెడికల్ స్టోర్) వారు క్రీడాకారులకు క్రీడా దుస్తులను సిఐ కుమార్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు అందజేశారు. క్రీడల్లోచురుగ్గా పాల్గొని సీఎం కప్ గెలుపొందాలని సూచించారు.. క్రీడా దుస్తులు బహుకరించిన విశ్వేశ్వర్ రెడ్డిని పోలీసులు, పిఈటిలు అభినందించారు. ఎస్సై ప్రసాద్ పిడి గ్రేస్, పీఈటి శ్రీధర్, తదితరులు ఉన్నారు.

అవోపా ఎన్నికల్లో వల్లాల సత్యనారాయణ ఘనవిజయం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలో జరిగిన ఆవోపా ఆర్య వైశ్య అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఎలక్షన్లో 234లతో వల్లాల సత్యనారాయణ ఘన విజయం సాధించడం జరిగింది. సందర్భంగా వల్లాల సత్యనారాయణ మాట్లాడుతూ అవోపా కుటుంబ సభ్యులకు నను ఇంత మెజార్టీతోగెలిపించినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసు కుంటాను, హనుమకొండ జిల్లాలో ఆర్యవైశ్యులను అన్ని విధాల ఆదుకుంటాం ప్రభుత్వం తరఫున మాట్లాడదాం తగినన్నినిధులు కేటాయించే వరకు పోరాడుదాం, ఆర్యవైశ్య భవనం ప్రతి మండలంలో ఏర్పాటు చేసుకుంటాం ఆర్యవైశ్య లో చాలా నిరుపేద కుటుంబానికి చెందినవారు ఉన్నారు వారిని మనమందరం ఆదుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వెలగందుల రాజు, చరణ్, సంపత్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చల్లా మాట ఉత్తదేనా ...!?



కొనుగోలు కేంద్రంలో అన్నదాతల అరిగోస

ఎల్లూరురంగంపేటలో నేటికీ ప్రారంభంకాని కొనుగోళ్లు

20వేల బస్తాల ధాన్యం నిల్వలు

కమ్ముకొస్తున్న మబ్బులతో వణుకుతున్న రైతన్న

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

శాపంగా మారిన రాజకీయ ఆధిపత్య పోరు

నవతెలంగాణ-సంగెం

దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించడన్న చందంగా మండలంలోని ఎల్లుర్ రంగంపేట కొనుగోలు కేంద్రంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఆకాశం వైపు చూస్తూ వర్షాలకు లబోదిబో మంటున్న రైతులు.ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం రైతుల ఊళ్ళల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సైతం రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని ఎక్కువగా కొనుగోలు కేంద్రాలను మండలానికి మంజూరు చేసినప్పటికీ పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వ మాట, ఎమ్మెల్యే మాటను ఖాతరు చేయకుండా ఇప్పటికీ కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యాన్ని కొన్న నాథుడే లేడు. పౌరసరఫరాల శాఖ అధికారులు గానీ, మార్క్‌ఫెడ్ అధికారులు గానీ స్పందించకుండా... దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడన్న సామెతను తలపిస్తుంది.ఒకటి కాదు రెండు కాదు దాదాపు 20వేల బస్తాల వరిధాన్యాన్ని రైతులు కుప్పలుగా పోసి ఎదురు చూస్తున్న విధానం అధికారుల అశ్రద్ధకు పరాకాష్ట. గ్రామంలో సంగెం సొసైటీ ఆధ్వర్యంలో గాని, ఓడిసిఎంఎస్ ఆధ్వర్యంలో గాని,రైతు సంఘాల ఆధ్వర్యంలో గాని,మహిళా సంఘాల ఆధ్వర్యంలో గాని కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.కానీ ఇప్పటివరకు గింజ కొన్నపాపాన పోలేదు. 10 వేలగోనె సంచులు రైతుల కోసం పంపించిన ప్పటికీ,వాటిని పంపిణీ చేయలేదు. రైతులు కొనుగోలు కేంద్రంలో తమవడ్లను కుప్పలుగా పోసుకొని పరదాలు,తాటిపత్రిలు, ఇండ్లలో ఉన్నచీరలను సైతం కుప్పల మీద కప్పి వర్షాలకు తడవకుండా జాగ్రత్త పడుతూ ఆవేదన చెందుతున్నారు. గ్రామంలో నెలకొన్న రాజకీయ ఆధిపత్య పోరు రైతుల పాలిటశాపంగా మారిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మేము కొనుగోలు చేస్తామంటే మేము కొనుగోలు చేస్తామని తగాదా వల్ల ఆలస్యం అవుతుందని రైతులు ఆపోహ చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మేలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

వర్షాలకు ఇబ్బంది పడుతున్నాం :

ఐలయ్య, ఎల్లుర్ రంగంపేట రైతు



గత నాలుగైదు రోజులుగా వర్షాలు పడతాంటే ఇబ్బంది పడుతున్నాం.నాకున్న మూడు ఎకరాల్ల 120 బస్తాల వడ్లను పండించి ఇక్కడికి తెస్తే పది రోజులుగా ఎవరు కొంటలేరు.మా బాధ రాములకు ముడుతాంది.

గోసైతాంది దయచేసి కొనండి :

బందెల కోమల, రంగంపేట రైతు



నేనువడ్లు తెచ్చి 20 రోజులు అయితాంది. ఇప్పటికీ కాంటా కాలేదు, కనీసం సంచులు ఇయ్యలేదు.6 0 బస్తాల వడ్లు కుప్పపోసి వర్షం వల్ల ఆగమాగం అయి తానం. ఎమ్మెల్యే సార్ చెప్పినా ఎందుకు కొనరు.దయచేసి కాంటాలు పెట్టండి.

అధికారుల పర్యవేక్షణ లోపం...

ఎండి ఇస్మాయిల్, ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకుందామంటే అధికారుల,ప్రజాప్రతినిధుల అలసత్వంతో అమ్మ లేక నెత్తి నోరు కొట్టుకుంటున్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లునోట్లో శనన్నట్టు తీరు మారకుండా రైతులను నట్టేట ముంచుతున్నారు.

వెంటనే ఎల్లుర్‌రంగంపేట సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి. లేకుంటే రైతులను కూడగట్టుకుని ఉద్యమిస్తాం.

ప్రజావాణితో ప్రజల సమస్యల పరిష్కారం : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో దూరం నుంచి కష్టపడి తమ సమస్యలపైన వినతులను ఇవ్వడానికి ప్రతీ సోమవారం కలెక్టరేట్‌కు ప్రజలు వస్తుంటారని, అట్టి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు ఎల్లప్పుడూ వివిధ శాఖల అధికారులు కృషి చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాల అమలుతో పాటు గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించే విషయంలో అన్నిశాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు. ఎంతో నమ్మకంతో తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల పట్ల జిల్లా యంత్రాంగం ఎప్పుడు సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. గ్రీవెన్స్ లో వచ్చేవినతులలో పేర్కొన్న సమస్య లను బట్టి తప్పకుండా వీలైనంత తొందరగా పరిష్కరించడానికే అధికా రులు కషి చేస్తారన్నారు.

కొన్ని సమస్యలు పరిష్కరించే తరుణంలో ఇతర శాఖల ద్వారా కూడా సమాచారం రావాల్సి వచ్చినప్పుడు మాత్రమే అట్టి సమస్యల పరిష్కారం కాస్త ఆలస్యం అవుతుందే గాని ఏఒక్క అర్జీ పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించే అవకాశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి : జీడబ్ల్యుఎంసీ కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణిలో స్వీకరించిన సమస్యలను పరిష్కరించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు.బల్దియా కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో నగరవాసుల నుండి ఆయన వినతులు స్వీకరించారు. ప్రజావాణికి వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం కార్యాలయంలో వెంటనే వీల్ చైర్ ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలోటౌన్ ప్లానింగ్ విభాగము 31, పన్నుల విభాగం 8, ఇంజనీరింగ్ విభాగం 14 , పబ్లిక్ హెల్త్, శానిటేషన్ విభాగము 06 , వాటర్ సప్లయ్, విద్యుత్ విభాగము 6, మొత్తం 65 దరఖాస్తులు స్వీకరించారు. కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ వింగ్‌లకు చెందిన సంబంధిత అధికారులకు సత్వర పరిష్కారానికి సిఫారసు చేశారు. ఫిర్యాదు దారుడు తిరిగి ప్రజావాణికి రాకుండా లిఖిత పూర్వకంగా జవాబు ఇవ్వాలని అన్నారు. వింగ్‌ల వారిగా ఉన్న పెండింగ్‌కు ఆయావింగ్‌లల అధికారులదే పూర్తిబాధ్యత అని, ప్రతీ వారం సమీక్షించి పెండింగ్ లేకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేలా పర్యవేక్షించాలన్నారు. ప్రజావాణిలో ఎక్కువ వినతులు రిపీటెడ్‌గా వస్తున్నట్లు పరిశీలించడం జరిగిందని, ఇకముందు అలాంటి వినతులు రాకుండా చూడాలన్నారు. పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ విభాగాలలో అధిక పెండింగ్ ఉన్నందున కార్యాచరణ ప్రణాళికతో ఆయా పెండింగ్‌లను త్వరితంగా పరిష్కరించాలన్నారు.ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన మురుగు కాలువల డామేజ్, మొరం వేయడం, ఇంటి చిన్న చిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, ఉద్యోగులకు ప్రతినెల ప్రోత్సాహ కంగా ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఇంచార్జి అదనపు కమిషనర్ అనిస్ ఉర్‌రషీద్, ఎస్ఈ లు ప్రవీణ్‌చంద్ర, కష్ణ రావు, సీపీ వెంకన్న, సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, సీహెచ్‌ఓ శ్రీనివాస్‌రావు, డిప్యూటీ కమిషనర్లు జోనా, శ్రీనివాస్‌రెడ్డి, బయాలజిస్ట్ మాధవరెడ్డి పాల్గొన్నారు.

గిరిజన తండాల అభివృద్ధికి రవాణా మార్గాలే దిక్సూచి : ఎంపీపీ



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

గిరిజన తండాలో మారుమూల ఆవాస ప్రాంతాలు అభివద్ధిని ఆ గ్రామాలకు చేపట్టిన రోడ్డు మార్గాలే దిక్సూచిగా నిలుస్తున్నాయని ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జెడ్పిటిసి సరోజన హరికిషన్ అన్నారు. నెక్కొండ మండలం మడిపల్లి గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో మడిపల్లి నుం డి హరిచంద్ర తండా వరకు 1.5 కిలో మీటర్లకు రూ. 1.30 కోట్లతో మంజూరైన బీటీరోడ్డు పనులను సర్పంచ్ తేజావత్ స్వాతి రమేష్,మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, ఎంపీటీసీ కవిత గోపి నాయక్ తో కలిసి వారు సోమవారం ప్రారంభించారు. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న గిరిజన తండాలు, ఆవాస ప్రాంతాలను గ్రామపంచాయతీలుగా చేసి స్వయంగా గిరిజనులే అభివద్ధి చేసుకునేలా కేసీఆర్ ప్రభుత్వం పాలన సౌలభ్యాలను కల్పించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో గిరిజన తండాల తండాలకు ప్రత్యేకించి రోడ్డు రవాణా మార్గాలను మెరుగుపరచడంతో ప్రతి మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. సర్పంచ్ స్వాతి రమేష్ మాట్లాడుతూ ఏళ్లకాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు మార్గానికి ఎమ్మెల్యేసహకారంతో నిధులు మంజూరయ్యాయన్నారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, సహకరించిన మండల ప్రజా ప్రతినిధులకు సర్పంచ్తో పాటు గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్ నాయక్, వార్డ్ మెంబర్స్ పాపయ్య, బద్రు ,వెంకన్న, జైపాల్, సొసైటీ డైరెక్టర్ గోపి, ఫుల్ సింగ్, రవీందర్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

రైతులను నష్టపరిస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే నన్నపనేని

నవతెలంగాణ-మట్టెవాడ

రైతులను నష్టపరిచే పని ఎవరు చేసిన ఉపేక్షించేది లేదని పోలీస్,విజిలెన్స్, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఫెర్టిలైజర్స్ సీడ్స్ వ్యాపారస్తుల సూచనలు చేస్తూ రైతులకు లాభం చేకూరే విదంగా తోడ్పాటునందించాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోరారు. వరంగల్ శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాల్ లో జరిగిన వ్యవసాయ, పోలీస్ టాస్క్ ఫోర్స్,విజిలెన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన పురుగుమందుల విక్రయదారులతో అవగాహన సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్,తెలంగాణ రైతు రుణ విమోచన కార్పొరేషన్స్ చెర్మెన్స్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామని తెచ్చుకున్న తెలంగాణలో రైతులు బాగుండాలి అని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిరైతులకు నీరు అందిస్తు న్నాం రైతులు గొప్పగా పంటలు పండించి తెలంగాణను అన్నపూర్ణగా మార్చు తున్నారనీరైతులు బాగుంటెనే వారిపై ఆధారపడిన ఫెర్టిలైజర్స్, సీడ్స్ వ్యాపారులు బాగుంటారనీ అన్నారు. వ్యవసాయ రంగం అనేది చైన్ సిస్టమని ఒకరిపై ఒకరు ఆధారపడితేనె ఈ వ్యవస్థ నడుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించడం అనేది మంచిది కాదని దాని వల్ల రైతులు ఎంతో నష్టపోతారని ఫెర్టిలైజర్స్ సీడ్స్ వ్యాపారస్తులు తగు జాగ్రత్తలు పాటించాలి కోరారు.



ఎవరు కావాలని మోసం చేయరని తెలిసి తెలియక చేస్తే దానిని వెంటనే సరిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్,విజిలెన్స్, వ్యవసాయ అధికారులు, ఫెర్టిలైజర్స్ సీడ్స్ అసోసియేషన్ పెద్దలు,వ్యాపారస్తులు హాజరయ్యారు.

'క్యాచ్ ది వాటర్' కళాజాత కార్యక్రమం

నవతెలంగాణ-సంగెం

నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో 'క్యాచ్ దివాటర్' అనే కార్యక్రమంపై కళారంజని సందీప్ బృందం చేత దేవీలాల్ ఆధ్వర్యంలో మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కూలీలకు కళాజాత కార్యక్రమం నిర్వహించారు.ఈ కళారూప ప్రదర్శనలో వర్షపు నీరును ఏవిధంగా ఒడిసి పట్టుకోవాలి, చెరువులలో పూడిక తీయడం, చెక్ డ్యాముల ద్వారా, ఇంకుడు గుంతల ద్వారా వర్షపునీరును కాపాడుకోవడం ద్వారా తాగునీటికి, సాగునీటికి, పశుపక్షాదులకు, జీవరాసులకు నీటి కొరత లేకుండా, నీరు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎన్‌వైకే వాలంటీర్లు గాలి భిక్షపతి, వెల్దండ సురేష్, కళాకారులు నాగరాజు, సురేష్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

కుట్టుశిక్షణా కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-సంగెం

మండలంలోని కాపులకనిపర్తిలో అన్నంనేని రామచందర్‌రావు సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ఆధ్వర్యంలో కుట్టుశిక్షణా కేంద్రం సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ కన్నా పరుశురాములు, డిస్ట్రిక్ట్ గవర్నర్, విశిష్ట అతిథులు సర్పంచ్ ఎర్రబెల్లి గోపాల్ రావు, ఎంపీటీసీ సుతారి బాలకష్ణ, లయన్ నడిపల్లి వెంకటేశ్వరరావు, లయన్ పాకాల చందర్‌రావు, పీజీడీ, ఏపీఎం కిషన్, లయన్ డాక్టర్ ఇ.రాంరెడ్డి, లయన్ డాక్టర్ వై.రాధకిషన్,వినోద్, ఆనంద్,సెర్ప్ సీసీలు స్వరూపరాణి, బొజ్జ సురేష్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ నేతను కలిసిన నాయకులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 327 ఐఎన్‌టియూసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శీలం రాజ్‌కుమార్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర హనుమకొండలోని ఐఎన్‌టియూసి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛము అందించి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు .అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్రుల అభ్యున్నతికి కషి చేస్తూ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని కోరడం జరిగింది.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదల కలలు సాకారం

మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

పేద ప్రజల కలలు సాకారం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా మండలంలోని పెంచికలపేట గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దత్తత గ్రామమైన అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎలాంటి పైరవీలు లేకుండా పేదప్రజలకు సంక్షేమ ఫలాలు అందరికీ అందాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పూర్తి చేసిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తి తో హాత్ సే హాత్ జోడోయాత్రను నిర్వహిస్తున్నట్లు, అందులో భాగంగా పల్లెపల్లెకు ప్రవీణన్న గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రవీణ్ రెడ్డి తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ఏకకాలంలో రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తాం అని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల సాయం చేస్తామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని, ఇంట్లో ఇద్దరు వద్ధులు ఉంటే కనీస ఫించన్ రూ.5వేలు ఇస్తామని, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని, భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేల సాయం, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ. 12 వేల సాయం అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌రెడ్డితో పాటుగా పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, మండల అధ్యక్షులు సుకినే సంతాజి, గొర్రె మహేందర్, హింగె శ్రీకాంత్, సుష్మారెడ్డి, ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్‌లు చల్ల మల్లారెడ్డి, దాట్ల రాములు, ముప్పు శ్రీనివాస్, దాట్ల ప్రవీణ్, ముప్పు మహేందర్, తళ్ళపల్లి దేవేంద్ర, పల్నేని రవీందర్‌రావు, కీతిరి లక్ష్మారెడ్డి, జిమ్మాల భీంరెడ్డి, చిట్టంపల్లి అయిలయ్య, మాజీ సర్పంచ్ మామిడి మోహన్ రెడ్డి, ఎర్రోళ్ల జగన్, గణేష్ నాగేంద్ర, తాళ్ళ శ్రీనివాస్, యాల్ల బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

క్రీడాకారులపై నిర్లక్షమేల : సద్దాం హుస్సేన్



నవతెలంగాణ-వేలేరు

క్రీడాకారులపై నిర్లక్షమేల పేరుకే సిఎంకప్ క్రీడాకారులను పట్టించు కొనేవారులేరని, మండలస్థాయి సిఎంకప్ విజేతలను జిల్లా స్థాయి పోటీలకు పంపడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సదుపాయలు కల్పించని పరిస్థితి ఉందని, జిల్లా కబడ్డి అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, క్రీడాకారుడు, వేలేరు ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు సోమవారం క్రీడాకారులతో కలిసి ఆవేదన వ్యక్తం చేసారు. ఈనెల 15 నుండి 17 వరకు మండల కేంద్రం వేలేరులో మండల స్థాయి సిఎంకప్ క్రీడా పోటీలు నిర్వహించారు. మండలస్థాయి విజేతలు జిల్లా స్థాయి పోటీల్లో సోమవారం పాల్గొనాల్సి ఉంది. కానీ క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనడానికి రవాణా సౌకర్యం, డిఏ, టీషర్ట సదుపాయాలు కల్పిస్తామని అధికారులు, ప్రజాప్రతినిదులు చెప్పి సదుపాయాలు కల్పించలేదని క్రీడాకారులు సద్దాంహుస్సేన్‌తో కలిసి వారి గోడును వ్యక్త పరిచారు. ఇప్పటికయినా క్రీడాకారులకు సదుపాయాలు కల్పించి సమస్య తీర్చాల్సిన బాద్యత అధికారులు, ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు.

మత్స్య సొసైటీ పాలకవర్గానికి సహకరించాలి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక మత్స్య సొసైటీ నూతన పాలకవర్గ సభ్యులు సోమవారం తహసిల్దార్ చలమల్ల రాజు, ఎస్సై ఇమ్మడి వీరభద్రరావులను మర్యా దపూర్వకంగా కలిసి కలిశారు. ఈ సందర్భంగా అధికారులు నూతన పాల కవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సొసైటీ పాలకవర్గానికి అధికారులు ఎల్లవేళలా సహకారం అందించాలని సొసైటీ అధ్యక్షులు గండి రాజమౌళి కోరారు. ఈ కార్యక్రమంలో ఐరబోయిన రాజు, మోరె నరేష్, డైరెక్టర్లు భాస్కర్, సురేష్, కుమార్‌లు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ-దామెర

మండలం కోగిలవాయిలో సర్పంచ్ గట్ల విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు ,ఉప సర్పంచ్ గోల్కొండ సాంబయ్య ,కార్యదర్శి సరళ ,ఎఫ్ ఏ రాజేశ్వరి పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ, మహబూబాబాద్
మంగళవారం 23 మే 2023 6

పూర్వ విద్యార్థులచే ఫ్రీజర్ బాక్స్ వితరణ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెల్లికట్టే యుపిఎస్ హైస్కూల్ విద్యార్థులచే 50 వేల రూపాయల విలువచేసే ఫ్రీజర్ బాక్స్‌ను గ్రామపంచాయతీకి గ్రామ సర్పంచ్ పోసాని పుష్పలీల సమక్షంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సోమారపు ఐలయ్య, దేశగాని బిక్షపతి, బందు నారాయణ, అనపురం వెంకన్న గౌడ్, కొల్లూరి శ్రీధర్, వార్డు సభ్యులు ప్రతికంఠం దేవేందర్ రాజు, నాయకులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, కొమ్ము నర్సయ్య, బందు రాహుల్, దీకొండ యాకన్న, కారొబార్ రమేష్ చందర్, పల్లె వెంకన్న, బందు మదార్, మంచె కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు ఉపయోగించుకోవాలని ఈ మంచి అవకాశాన్ని కల్పించిన పూర్వ విద్యార్థులకు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆయిల్ ఫామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆయిల్ ఫామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ సోమవారం తెలంగాణ సచివాలయంలోని అగ్రికల్చర్ అండ్ ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావుకు కలిసి తెలంగాణ పామాయిల్ రైతు అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం తెలంగాణ సచివాలయంలోని ఆయిల్ పెయిడ్ చైర్మన్ కంచర్ల కృష్ణారెడ్డి, ఎండి సురేందర్ రెడ్డి, తెలంగాణ స్టేట్ ఫార్మర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆలపాటి రామచంద్ర ప్రసాద్,సెక్రటరీ స్వామి,వైస్ ప్రెసిడెంట్ సోమిరెడ్డిలతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ఆయిల్ ఫామ్ ఫ్రూట్ రైతులకు గిట్టుబాటు ధర కోసం 13,800 రూపాయల నుండి 16,000 రూపాయల వరకు పెంచాలని కోరారు.

విత్తనాల షాపుల్లో ముమ్మర తనిఖీలు











నవతెలంగాణ-బయ్యారం

వ్యవసాయ శాఖ కమిషనర్ తెలంగాణ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ మహబూబాబాద్, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మహబూబాబాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ టీం సోమవారం మండలంలోని గంధంపల్లిలోని శ్రీ దివ్య ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్, విత్తన షాపులో తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలో ఎస్.ఐ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ నాయక్ పాల్గొన్నారు. ఈ తనిఖీలో ధరల పట్టిక, ఇన్వాయిస్ బిల్స్, ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్, డీసీ బిల్స్, జీఓటి స్టార్‌బుక్స్, బిల్‌బుక్స్ క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. ప్రత్యేకంగా నకిలీ విత్తనాలు అమ్మకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని డీలర్లకు చెప్పడం జరిగింది. మండలంలో అపరిచిత వ్యక్తులు తిరిగి గ్రామాల్లో వాహనంలో అమ్మడం గాని లేదా వైట్ క్లాత్ బ్యాగులో తీసుకొచ్చి అమ్మడం గాని చేసినట్లయితే శిక్షార్హులవుతారని, లూజ్ సీడ్ అవ్వకూడదని, ప్యాకింగ్ గాని లేదా లేబుల్ సరిగా లేనివి అమ్మకూడదని, గ్రామాల్లో వాహనాలలో గాని సరిగా ఒరిజినల్ సీడ్ అయినా సరే తీసుకోకూడదని సూచించారు. డీలర్లు అనుమతి లేని గోదాములలో విత్తనాలు నిల్వ ఉంచుకోకూడదని, డీలర్లు నిబంధనల పై నిర్లక్ష్యం చేసిన యెడల లేదా అశ్రద్ధ చూపిన యెడల విత్తన చట్టం 1966 ప్రకారంగా డీలర్ల పై చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు.

నెల్లికుదురు : రైతులను మోసం చేసి డబ్బులు సంపాదించుకోవాలనే ఉద్దేశంతో నిర్వాహకులు నాసిరక విత్తనాలు అమ్మితే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని నెల్లికుదురు ఎస్ఐ కనుకుల క్రాంతి కిరణ్ హెచ్చరించారు. సోమవారం పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువులు, విత్తన పురుగుమందుల షాప్‌లలో తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని లక్ష్మీ ఫర్టిలైజర్స్, సోమేశ్వర ఏజెన్సీస్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా నాసిరకం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మినట్లయితే వారి మీద చట్టపరమైన పరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. వ్యవసాయ శాఖ నియమ నిబంధనల కనుగుణంగా విత్తన ఎరువుల, పురుగుమందుల వ్యాపారం నిర్వహించాలని, తన సొంత లాభాల కోసం కల్తీ విత్తనాలు కానీ అధిక రేట్లు అమ్మిన కూడా సహించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో నెల్లికుదురు ఏఎస్ఐ యాకన్న, వ్యవసాయ శాఖ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి, షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.

గూడూరు: గూడూరు మండల కేంద్రంలోని పలు ఫెర్టిలైజర్ షాపులను ఎస్ఐ రాణా ప్రతాప్, వ్యవసాయ శాఖ అధికారి ఏ.రాకేష్‌లు తనిఖీలు నిర్వహించారు. రాబోయే సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపుల యజమానులుఫెర్టిలైజర్ షాపుల నిర్వహణ లోపం ఉండడంతో పలు సూచనలు ఇచ్చారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు ఫెర్టిలైజర్ షాప్‌ల ముందు బోర్డు ఏర్పాటు చేసి షాపులో ఎన్ని రకాల విత్తనాలు ఉన్నాయో ప్రదర్శించాలని సూచించారు. ఎవరైనా షాప్ యజమానులు సూచనలను పాటించకుంటుంటే శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గార్ల : విత్తన డీలర్లు విధిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ప్రభుత్వ అనుమతిని పొందిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని నిబంధనలు అతిక్రమించే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, ఎస్సై బానోత్ వెంకన్నలు అన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు స్థానిక ఎవిఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మండల విత్తన డీలర్ల సమావేశంలో వారు మాట్లాడారు. విత్తనాల వ్యాపారులు రైతులకు విత్తనాలు అమ్మేటప్పుడు, కంపెనీల వద్ద స్టాక్ తీసుకునేటప్పుడు బిల్లులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. విత్తనాల స్టాక్ బోర్డు ను, స్టాక్ రిజిష్టరును ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, రైతులు అడిగిన విత్తనాలను మాత్రమే ఇవ్వాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలు, గత సంవత్సరంలో బాగా దిగుబడి పొందిన బ్రాండెడ్ విత్తనాలను మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు. విత్తనాలను ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని,గడువు దాటిన విత్తనాలను షాపులలో నిల్వ ఉంచరాదని, స్టాక్ రిపోర్ట్‌ను ప్రతి వారం మండల వ్యవసాయ అధికారికి అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల విత్తనాల డీలర్లు పాల్గొన్నారు

కేసముద్రం రూరల్ : కేసముద్రం రైతు వేదిక యందు, కేసముద్రం మండలం, ఇనుగుర్తి మండల విత్తన డీలర్లకు వానకాలం సీజను 2023 వ్యవసాయ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు విత్తనాల సరఫరా, నకిలీ విత్తనాలను అరికట్టడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ రూరల్ సీఐ శ్రీ రమేష్, కేసముద్రం మండల పరిషత్ అధ్యక్షులు ఓలం చంద్రమోహన్, మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి.వెంకన్న, కేసముద్రం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తిరుపతి, తహసిల్దార్ కేసముద్రం పులి సాంబశివుడు, మహబూబాబాద్ జిల్లా డీలర్ అసోసియేషన్ కన్వీనర్ ఓలం రమేష్ డీలర్లకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. సిఐ మాట్లాడుతూ ప్రతీ డీలరు విధిగా స్టాక్ రిజిస్టర్లు, మెయింటైన్ చేయాలని ప్రతీ విత్తనానికి సంబంధించినటువంటి కంపెనీ పీసీలు, ఇన్వైసులు, మెయింటైన్ చేయాలని ప్రతి రైతుకు విధిగా బిల్లు ఇవ్వాలని అదేవిధంగా స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డు మీద రాసి ఉంచాలని వారు కోరారు. అదేవిధంగా రైతులకు నాణ్యమైన కంపెనీ విత్తనాలను సరఫరా చేయాలని కోరారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు, అదేవిధంగా గ్రామాలలో అపరిచిత వ్యక్తులు తిరిగి లైసెన్సు లేకుండా, కంపెనీ లేబుల్ లేకుండా,లూజు పత్తి విత్తనాలు గాని మరియు ఎటువంటి అనుమతులు లేని విత్తనాలు అమ్మినట్లయితే వ్యవసాయ, పోలీసు శాఖ వారికి తెలియజేయాలని వారు కోరారు. మండల పరిషత్ అధ్యక్షులు ఒలం చంద్రమోహన్ మాట్లాడుతూ విత్తన డీలర్లు ఇటు రైతులకు అటు వ్యవసాయ శాఖ అధికారులకు వారధులుగా పనిచేసి రైతులకు మంచి సలహాలు సూచనలు చేసి మంచి పంట దిగుబడులు వచ్చేందుకు సహకరించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ విత్తన డీలర్లు విత్తన చట్టము లోబడి వారి యొక్క వ్యాపారాన్ని కొనసాగించాలని అదే విధంగా బిల్ బుక్కులు, ఇన్వైసులు, స్టాక్ రిజిస్టర్లు స్టాక్ బోర్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని వారు కోరారు. ఎవరైనా అతిక్రమించినట్లయితే శాఖ పరమైన చర్యలు విత్తన చట్టం ప్రకారము తీసుకుంటామని కోరారు. అనంతరం కేసముద్రం మండలంలోని పలు విత్తన దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ తిరుపతి గారు తనిఖీలు వేసి విత్తన డీలర్లకు పలు సలహాలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలం ఇనుగుర్తి మండలాల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.



మచ్చుపహాడ్లో గ్రామ దేవతల ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని మచ్చుపహడ్ గ్రామంలో గ్రామ దేవతల ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం పెద్దమ్మ, పోచమ్మ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తులన తరలివచ్చి విగ్రహాలకు నీళ్ల పోసి తమ కోర్కెలను తీరాలని మొక్కులు మొక్కున్నారు. అనంతరం గ్రామ ఆడబిడ్డలు. కూడ్రాయికి నీళ్ల పోసి మొక్కులు మొక్కుకున్నారు. 23న (నేడు) విగ్రహాలను దాన్యంలో ఉంచటం కంటమహేశ్వర, రేణుక ఎల్లమ్మ పట్నాలు, 24న పెద్దమ్మ, పోచమ్మ విగ్రహం ప్రతిష్ఠ 25న పెద్దమ్మ బోనాలు, పోచమ్మ బోనాలు, దుర్గమ్మ బోనాలు చేసి నైవేద్యాల సమర్పణ, 26న వనభోజనాలతో గ్రామ దేవతల ఉత్సవాలు ముగుస్తాయని గ్రామ సర్పంచ్ రామిని శివరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఛైర్మన్ గుండిటి రాజశేఖర్, సభ్యులు, మురళి, నాగపురి రాజు, రాజశేఖర్, కుమ్మరి సంఘం నాయకుల, ముదిరాజ్ నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

టీడీపీ నియోజక వర్గ నాయకులు ప్రభాకర్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆపార్టీ నియోజక వర్గ నాయకులు బైరపాక ప్రభాకర్ పిలుపు నిచ్చారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పార్టీ సభ్యత్వాలు డిజిటల్ రూపంలో చేయడం జరిగిందన్నారు. కాగా కొన్ని టెక్నికల్ సమస్యలవల్ల డిజిటల్ సభ్యత్వాలలో అంతరాయం కలిగిందని అన్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి కమిటీ, పార్టీ పదవులను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. కొందరూ అత్యుత్సాహంతో రద్దైన కమిటీలు ఉన్నట్లుగా చూపుతూ, తీర్మానాలు చేస్తూ, పార్టీ నియమ నిబంధనలు పాటించడంలేదంటూ ఆరోపించారు. ఇప్పటికైనా పార్టీ నియమాలను పాటిస్తూ, పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంటు నాయకులు క్రిష్టారెడ్డి, జిల్లా నాయకులు గుగులోత్ మోహన్, సిద్ధిరాములు, మాదిరెడ్డి ధర్మారెడ్డి, జింక కుమారస్వామి, ప్రశాంత్, శ్రీనివాస్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం సబ్ స్టేషన్ తండాలో దుర్గామ్మ విగ్రహప్రతిష్ఠ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల కేసముద్రం సబ్ స్టేషన్ తండ దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో మహబూబాబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న, ఎంపీటీసీ బాలు నాయక్, సర్పంచ్ వెంకన్న, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సత్యానంద్,గ్రామ పార్టీ అధ్యక్షులు గోపాల వెంకట్‌రెడ్డి, యాదగిరి, ఎస్టీ సెల్ మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు నరేష్, గ్రామ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంజీవ్ నాయక్‌ను కలిసిన ఐక్యవేదిక నాయకులు

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రానికి వచ్చిన సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భుక్య సంజీవ్ నాయక్‌ను సోమవారం లంబాడీల ఐక్యవేదిక నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జర్పుల శ్రీను, గౌరవ సలహాదారులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, ఆజ్మెర శంకర్, సునీల్, దెవొజి, టిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు భూక్య బాబూలాల్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు శివ నాయక్, భరత్, ఉద్యోగ సంఘ నాయకులు అజ్మెర కోటేశ్వరరావు నాయక్, ఆజ్మెర శంకర్ నాయక్, సునీల్ నాయక్, ఆజ్మెర దెవొజి నాయక్, కుమార్ నాయక్, వీరు, సాయి తదితరులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్యం పరిరక్షణ మనందరి బాధ్యత

మున్సిపల్ చైర్మన్ పోకల జమున

నవతెలంగాణ-జనగామ

జీవవైవిధ్య పరిరక్షణ కోసం ప్రజలందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున అన్నారు. సోమవారం జనగామ పట్టణ జీవ వైవిధ్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో పోకల జమున మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణ పై ప్రతి ఒక్కరూ అవగాహనతో ప్రాణకోటి ఆధారమైన పశుపక్షాది జీవులను పరిరక్షించుక్మకో వాలని కోరారు. మొక్కలు నాటి చెట్లను పెంచి పర్యావరణ సమతుల్యతను పాటుపడాలని జమున కోరారు. పెరుగుతున్న ఎండలు తగ్గాలంటే ప్రతిఒక్కరు చెట్లను నాటి హరితహారంలో పాలుపంచు కోవాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపాల రజిత, జనగామ పట్టణ జీవవైవిధ్య యాజమాన్య కమిటీ కార్యదర్శి పేర్ని స్వరూప, వాంకుడోత్ అనిత, చెంచా రపు పల్లవి, అరవింద్ రెడ్డి, పానుగంటి ప్రవీణ్ కుమార్ జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న జనగామలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర స్థాయి మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాన్ని సోమవారం జనగామలో ఆవిష్కరించారు. ఈ నెల 28న ఉదయం 10.30కు స్థానిక ఎస్ఎంఆర్ గార్డెన్‌లో జరిగే ఈ సమ్మేళనానికి కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి అధ్యక్షత వహిస్తుండగా ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్ మంత్రి దయాకర్‌రావు, మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్, స్థానిక జిల్లా పరిషత్‌చైర్మెన్ సంపత్‌రెడ్డి, శాసన సభ్యులు యాదగిరిరెడ్డి, కలెక్టర్ శివలింగయ్య తదితరరులు పాల్గొంటారు.



ముదిరాజుల ఆత్మబంధువు సీఎం కేసీఆర్

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్

నవతెలంగాణ-తొర్రూరు



ముదిరాజుల బాధలు తీర్చి సీఎం కేసీఆర్ వారి ఆత్మబంధువయ్యారని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్, జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ ముదిరాజ్‌లు అన్నారు. రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర సలహాదారులు పిట్టల రవీందర్ ముదిరాజ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సోమవారం డివిజన్ కేంద్రం నుంచి జిల్లా నాయకులు హైదరాబాదుకు ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ముదిరాజ్ బిడ్డ సంతోషంగా ఉండాలన్నదే కేసీఆర్ తపన అని, ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఇబ్బందులు పడ్డ ముదిరాజ్‌లు బీఆర్ఎస్ పాలనలోనే సర్వతోముఖాభివృద్ధి సాధించారన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా 46,531 చెరువులను పునరుద్ధరించి పూర్వవైభవం తీసుకువచ్చిందన్నారు. కాళేశ్వరం వంటి భారీ నీటి పారుదల ప్రాజెక్టు వల్ల రాష్ట్రంలో నీటి వనరులు బాగా పెరిగాయి. చెరువులు, కుంటలు, సరస్సులు, తదితర నీటి వనరుల్లో చేపల పెంపకం ద్వారా ముదిరాజ్‌ల ఆదాయం కూడా పెరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారులకు రూ.354 కోట్లతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసిందని, రూ.45 కోట్లతో 54 కోట్ల రొయ్య పిల్లలు పంపిణీ చేసిందని, చేప పిల్లల పంపిణీ ద్వారా 4 లక్షలకు పైగా మత్స్యకారులకు లబ్ధి చేకూరిందన్నారు.సుమారు 26 వేల కోట్ల సంపద సృష్టి జరిగిందని, స్వరాష్ట్రంలో మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో 7.60 కోట్లతో 784 అధునాతన ఫిష్ మార్కెట్లు ఏర్పాటయ్యాయన్నారు. కోకాపేటలో 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.5 కోట్లతో ముదిరాజ్ భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించారని,18 ఏండ్లు నిండిన ప్రతి ముదిరాజ్ బిడ్డకు మత్స్యకార సభ్యత్వం, ఏటా ఉచితంగా చేప పిల్లలు, రొయ్యల పంపిణీ చేస్తుందన్నారు. ఇప్పటికే ఇందుకోసం రూ.500 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి పిట్టల ధనుంజయ్, సూరయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు,తొర్రూరు, మరిపెడ, కేసముద్రం, నర్సింహులపేట,చిన్న గూడూరు,ఇనుగుర్తి మండలాల అధ్యక్షులు కొత్తూరు రమేష్,బయ్య ఉపేందర్, లింగాల పిచ్చయ్య, మంద వెంకన్న, గంగరబోయిన శ్రీనివాస్, మల్లం యాకయ్య మండల ప్రధాన కార్యదర్శులు గంధం చంద్రమూర్తి, నీల వెంకన్న, రావుల శ్రీనివాస్, పదిరవెంకన్న, సొసైటీ అధ్యక్షులు గోనెల వెంకన్న, బత్తెం లక్ష్మణ్, దుస నాగరాజు, అరిగె రాములు, సింగాని అశోక్, తుమ్మల విజయ్, బోయిని లక్ష్మణ్,బచ్చలి వెంకన్న, శంకరబోయిన యాకన్న పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : ముదిరాజ్‌ల సంక్షేమం కోసం ప్రియతమ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ అన్నారు. హైదరాబాదులో సోమవారం నిర్వహించే రాష్ట్ర మత్స్యకార సహకార సొసైటీల సమాఖ్య చైర్మన్‌గా పిట్టల రవీందర్ ప్రమాణ స్వీకారోత్సవానికి మహబూబాబాద్ జిల్లా నుంచి నీలం దుర్గేష్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం సహకార సంఘాలను ప్రభుత్వం ఒక సమాఖ్యగా ఏర్పాటు చేసి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను నియమించారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులకు ఉచితంగా చేపల పిల్లలను ప్రభుత్వం పంపిణీ చేస్తోందని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన మత్స్యకార యువకులకు సహకార సంఘంలో సభ్యత్వం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు ఈ సభ్యత్వం ద్వారా వర్తిస్తాయని తెలిపారు. ఆయన వెంట ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్, దుండి వెంకన్న, కార్యదర్శి ఎదురబోయిన సూరయ్య, గ్రామ సహకార సంఘాల అధ్యక్షులు తరలి వెళ్లారు.



రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాటారం

జూన్ 2న కాంగ్రెస్ పార్టీ నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీల్లో యువతి, యువకులు పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని డిసిసి అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఆన్ లైన్ క్విజ్‌కు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం కాటారం క్యాంప్ ఆఫీసులో విడుదల చేశారు. రాష్ట్రంలో యువత నిరుద్యోగంతో బాధపడుతున్న సందర్భంలో ఏఐసీసీ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో యూత్ నిరుద్యోగ డిక్లరేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఈ యూత్ అన్ లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి నియోజకవర్గ వారీగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. అత్యధికంగా యువత ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్‌లో పోటీలు కొనసాగుతాయని తెలిపారు. పోటీలో పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ వెబ్‌లింకుతో ఎస్ఎంఎస్‌ను స్వీకరించడానికి 7661899899కి మిస్డ్‌కాల్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, ఎంపిటిసి రవీందర్ రావు, రామ్మోహన్, లచ్చిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ పద్ధతిలో ఆరుగురి వైద్యుల నియామకం

డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు



కాంట్రాక్ట్ పద్ధతిలో ఒక సైకాలజిస్ట్, ఒక ఆయుష్ వైద్యాధికారులతో పాటు నలుగురు ఆర్బిఎస్కె వైద్యుల నియామించినట్లుజిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయుష్ వైద్యాధికారులకు, సైకాలజిస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు సోమవారం నిర్వహించారు. ఇందులో ఆయుష్ వైద్యాధికారులకు ఐదు ఖాళీలకుగాను 9మంది హాజరయ్యారని తెలిపారు. సైకాలజిస్ట్ ఒకటి ఖాళీగాను ఎనిమిది మంది అభ్యర్థులు హాజరయ్యారు. ముందుగా వీరికి సంబంధించి సోమవారం 12 గంటల వరకు వారి నుండి సర్టిఫికెట్స్ తీసుకొని, ప్రొవిజినల్ మెరిట్ లిస్టు తయారుచేసి ప్రదర్శించి ఏదేని అనుమానాలు ఉన్నంటే తెలియపరచాలని సమయం ఇచ్చారు. తరువాత ఫైనల్ మెరిట్ లిస్టు ప్రదర్శించారు. అనంతరం డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఇంటర్వ్యూ ప్రక్రియను చేపట్టారు. సైకాలజిస్ట్ పోస్టు ఒకటికిగాను మెరిట్ జాబితా ప్రకారం పి.కిరణ్ కుమార్‌ను ఎంపికచేశారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ల మెరిట్ ప్రకారం డాక్టర్ స్వప్నను, ఆర్బిఎస్కేలోని ఖాళీలకు సంబంధించి నాలుగింటికి డాక్టర్ జి.వెంకటేష్, డాక్టర్ జె.ప్రత్యూష, డాక్టర్ ఎస్వి.చంద్ర, డాక్టర్ రేణుక, కిన్నెరను ఎంపిక చేశారు. ఈ ప్రక్రియలో కార్యాలయ సిబ్బంది, సూపరింటెండెంట్ విజయ భాస్కర్, ఎన్హెచ్ఎం మేనేజర్ తిరుపతిరెడ్డి, డెమో తిరుపతయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే

నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-టేకుమట్ల

కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్‌లో పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి 137 ఏళ్ల చరిత్ర ఉందని ఎంతోమంది త్యాగాలతో కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం తెచ్చింది అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందని, ప్రజలు నష్టపోయారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ఏఒక్క హామీని అమలు చేయలేదని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చేసిన భారత్ జూడో యాత్ర దేశ ప్రజల్లో ఉత్సాహం నింపిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారన్నారు. పార్టీ గెలుపు కొరకు కష్టపడి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్ యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి సుదర్శన్ గౌడ్, జిల్లా నాయకులు ఓరుగంటి శేఖర్, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధుకు మద్దతు ఇవ్వాలి

నవతెలంగాణ-మహాదేవపూర్



మంథని నియోజకవర్గంలోని పేదప్రజలకు అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బాబు జగ్జీవన్ లాంటి మహనీయుల ఆశయాలను పుట్ట మధు విప్లవాత్మకంగా ప్రచారంలోకి తెస్తున్నారని, పుట్ట మధుకు రాబోయే ఎన్నికల్లో దళితులంతా మద్దతు ఇవ్వాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేమునూరు జక్కయ్య అన్నారు. ఆదివారం రాత్రి మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో సీనియర్ నాయకులు పల్లెసంటి మల్లు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో జక్కయ్య మాట్లాడారు. గత పాలకులు దళితులను ఓటు బ్యాంకుగా చూశారే కానీ దళితుల అబివృద్ధికి ఎలాంటి ప్రయత్నం చేయలేదని విమర్శించారు. నాలుగు సంవత్సరాల నాలుగు నెలల ఎమ్మెల్యే పదవీకాలంలో అనేక గ్రామాలలో ఎంతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పల్లె రాజు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి తలారి గట్టయ్య, మండల నాయకులు చక్కినారపు చందు, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి చింతకుంట్ల సతీష్‌లతోపాటు ఎల్కేశ్వరం గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలి

జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు చెపూరి ఓదెలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చేపూరి ఓదెలు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గొల్లకురుమలకు గొర్రెల పంపిణీకి బదులు నగదు బదిలీ చేయాలన్నారు. గొర్రెల పంపిణి (నగదు బదిలీ) వెంటనే ప్రారంభించాలన్నారు. 19 సంవత్సరాలు దాటిన వారందరి కి గొర్ల యూనిట్లు మంజూరు చేయాలని, చనిపోయిన గొర్లు, మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులందరికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో గొర్రె అనిల్, ఉడుత మల్లయ్య , జులువాల వివేక్, సకినాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
మంగళవారం 23 మే 2023

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన దాసారపు సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కాగా సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పరామర్శించి 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. సారయ్య కుటుంబానికి తీన్మార్ మల్లన్న టీం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు పుప్పాల శ్రీనివాస్, చింతల రాము, పిట్టల వెంకటేష్, అక్షయ్, వంశీ, వినయ్, అఖిల్, రమేష్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుడికి నాగ రమేష్ పరామర్శ

అన్నివిధాల అండగా ఉంటామని భరోసా

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని సీనియర్ పాత్రికేయుడు ఎర్రం స్వామి తల్లి ఎర్రం లక్ష్మీ ఈ నెల 22న మతి చెందగా ఆయన కుటుంబాన్ని శ్రీరామకష్ణ సేవా ట్రస్టు వ్యవస్థాపకులు బాడిశ నాగ రమేష్ సోమవారం పరామర్శించారు. మతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న రమేష్ ట్రస్టు అండగా ఉంటుందని స్వామికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట జానపట్ల జయరాజ్, మంచర్ల రమేష్, దిలీప్, ఆదినారాయణ, మహేష్, చౌలం వేణులు పాల్గొన్నారు.

చిన్నబోయిన పెద్దాస్పత్రి

గతమేంతో ఘనం ప్రస్తుతం నిర్లక్ష్యం
ఆసుపత్రిలో అరకొర వైద్యం
స్థాయికి తగ్గ వైద్యం అందక రోగుల ఇక్కట్లు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ప్రభుత్వ పెద్దాసుపత్రి కాస్త చిన్నబోయింది. గతంలో జరిగిన వైద్య సేవలు ప్రస్తుతం జరగకపోవడంతో అధికారుల నిర్లక్ష్యంపై పలు రకాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని పాలకులు చెబుతున్నా వైద్యుల కొరత వేధిస్తున్నది. మహాదేవపూర్ ఆసుపత్రిలో 9 మంది వైద్యులకు గాను డెప్యుటేషన్ పై కొందరు,కొందరు వంతులవారిగా విధులకు రావడంతో ఉన్నవారితో కాలం వెల్లదీస్తున్నారు. సరిపోను డాక్టర్లు లేక కొన్నిసార్లు చేతులెత్తేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉన్న ఒక్క డాక్టర్ 24 గంటల పద్ధతిన పని చేస్తున్నారు. బాలింతలు, గర్భిణులు కాకుండా నిత్యం 300పైగానే ఓపీ రోగులు వస్తుంటారు. అత్యవసర సమయాల్లో వైద్యులు అందుబాటులో లేక ఆస్పత్రికి వచ్చిన వారు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రికి వస్తే పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని రోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మారుమూల మండలాలైన మహాదేవపూర్, పలిమెల, కాటారం,బ మహాముత్తారం, మల్హర్ మండలాలకు సంబంధించి ఎక్కువ శాతం మహాదేవపూర్ ఆసుపత్రి పెద్ద దిక్కు. ఆస్పత్రిలో ఉండాల్సింది 9 మంది వైద్యులు. కానీ ఉన్నవారు ముగ్గురే. కొన్ని విభాగాలకు అసలు డాక్టర్లే లేరు.

సాధారణ ప్రసవాలు మాత్రమే

30 పడకల ఆస్పత్రి అయినా ఆ స్థాయిలో వైద్యం అందడం లేదు. మహాదేవపూర్ ప్రధాన కేంద్రం చుట్టుపక్కల 100 గ్రామాలు ఉన్నాయి. దీంతో ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే సుమారు ఐదు నుంచి యాభై కిలోమీటర్లు దూరంలో ఉన్న మహాదేవపూర్ ఆసుపత్రికి రావాలి. తీరా ఇక్కడకు వచ్చిన తర్వాత వైద్యులు లేకపోతే అక్కడ నుంచి 100 కిలోమీటర్లు దూరంలో ఉన్న వరంగల్‌కు వెళ్లాల్సిందే. ప్రస్తుతం సామాజిక ఆరోగ్యకేంద్రం పరిస్థితి దారుణంగా ఉంది. వైద్యులు లేక వెలవెలబోతోంది. గతంలో జిల్లా కలెక్టర్ సహకారంతో అన్ని వసతులతో కూడిన ఆస్పత్రిని అభివృద్ధి చేశారు. దీనికి తోడు వైద్యులు, సిబ్బంది సహకరించడంతో ప్రతి నెల 30 నుంచి 50 (సాధారణ, ఆపరేషన్) డెలవరీలతో పాటు వివిధ రకాల వైద్యసేవలు అందేవి. దీంతో ఐదు మండలాలకు సంబందించిన వారు కాకుండా మహారాష్ట్ర చెన్నూరు,ఇతర ప్రాంతాల నుంచి కూడా గర్భిణీలు ఈ ఆస్పత్రికి వచ్చి పురుడు పోసుకునేవారు. ఆసుపత్రిలో జనరల్ సర్జన్ ఒకరు, గైనికాలజిస్ట్‌లు ఇద్దరు, పిల్లల వైద్యులు ఒకరు, మత్తు వైద్యులు ఒకరు, దంత వైద్యులు ఒకరు, జనరల్ ఎంబీబీఎస్ స్ ముగ్గురు. ఇలా మొత్తం 9 మంది ఉండాలి. ప్రస్తుతం గైనకాలజిస్ట్,దంత వైద్యుడితో పాటు సిబ్బంది డిప్యుటేషన్ పై జిల్లా ఆసుపత్రికి వెళ్లడంతో ప్రస్తుతం ఇద్దరు ఉన్నారు. వీరికి తోడు ఎంబీబీయస్ ఒకరు మాత్రమే రోగులకు సాధారణ చికిత్సలు అందిస్తున్నారు.

శాపంగా మారిన జిల్లా ఆసుపత్రి

మారుమూల ప్రాంత ప్రజలకు వైద్యం అందించాలనే సంకల్పంతో అప్పటి నాయకులు ఆసుపత్రి ఏర్పాటు చేశారు. కానీ, ప్రభుత్వ సంకల్పానికి విరుద్ధంగా అధికారులు వ్యవహరిసున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కొంతకాలం క్రితం ఆసుపత్రిలో స్త్రీల వైద్య నిపుణులు సర్జన్ పిల్లల వైద్యుడు అందుబాటులో ఉండి ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందించడంలో సఫలమయ్యారు. ఇదిలా ఉంటే జిల్లా కేంద్రమైన భూపాలపల్లిలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు మహాదేవపూర్ ఆసుపత్రికి శాపంగా మారింది దీంతో వైద్యులతో పాటు కొంతమంది సిబ్బందిని డిప్యూటేషన్‌పై జిల్లా ఆసుపత్రికి పంపించడంతో వైద్య సేవలు కుంటు పడ్డాయి. ఆసుపత్రికి వస్తున్న రోగులకు ప్రథమ చికిత్స అందిస్తూ పట్టణ ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారు. దీంతో పట్టణాలకు వెళ్లి వైద్యం చేసుకోవడానికి ఆర్థిక పరిస్థితులు సహకరించక దేవుడిపై భారం వేసి ఇంటిదారి పడుతున్నారు. కొంతకాలం క్రితం వివిధ రకాల ఆపరేషన్లతో పాటు గర్భిణీలు,ఆరోగ్య సమస్యలతో పక్కనున్న మహారాష్ట్ర నుండికూడా రోగుల రాకతో ఆసుపత్రి కలకళలాడింది ప్రస్తుతం దీనిని పట్టించుకునే నాధుడే లేడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పూర్తి స్థాయి వైద్యులను నియమించి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు..



జిల్లాస్థాయి అధకారి స్వార్థంతో...

దశాబ్దాల కాలంగా మారుమూల ప్రాంత ప్రజలకు ఓ స్థాయిలో వైద్య సేవలు అందించిన ఆస్పత్రిపై ఓ జిల్లా స్థాయి అధికారి తన స్వార్ధానికి మహాదేవపూర్ ఆస్పత్రిలో సరైన సేవలు అందడం లేదు మహాదేవపూర్ లో ఆసుపత్రి అవసరం లేదంటూ జిల్లా కలెక్టరు కు ఫిర్యాదు చేసి కలెక్టర్ దష్టి మళ్లించి ఇక్కడి వైద్య సిబ్బందిని జిల్లా ఆసుపత్రికి డిప్యుటేషన్ వేసేలా చేసినట్లు సమాచారం.

రైస్ మిల్లర్లు, వే బ్రిడ్జి నిర్వాహకుల కుమ్మక్కు!



ధాన్యం తుకంలో మోసం
ప్రతి లారీకి 2 క్వింటాళ్ల నుండి 5 క్వింటాళ్ల వరకు అదనంగా కోతలు

నవతెలంగాణ- కాటారం

రైస్ మిల్లర్లు, ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, వే బ్రిడ్జి నిర్వాహకులు చేతులు కలిపి అన్నదాతలను నిండా ముంచుతున్నారు. తరుగు పేరుతో రైతులకు కుచ్చుటోపి పెడుతున్నారు. ఒక్కొక్క లారీ లోడుకు అదనంగా మూడు నుండి ఐదు క్వింటాళ్ల తూకంలో తేడా చూపిస్తూ దోచుకుంటున్నారు. కాటారం మండలంలోని ఓ రైస్ మిల్లుకు సంబంధించిన వే బ్రిడ్జి నిర్వాహకం ఘరానా మోసం ఆలస్యంగా వెలుగు చూసింది. కాటారం మండలం దామరకుంట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మండలంలోని స్థానిక అన్నపూర్ణ ధర్మ కంట వద్ద తూకం వేయిస్తున్నారు. అన్నపూర్ణ ఇండస్ట్రీస్ యజమాని అన్నపూర్ణ ధర్మకాంటా నిర్వహిస్తున్నారు. తన రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యాన్ని అన్నపూర్ణ ధర్మకాంటాలో తూకం వేయిస్తూ లారీకి రెండు నుండి నాలుగు క్వింటాల వరకు తేడా చూపిస్తున్నారు. అనుమానం వచ్చిన రైతులు లారీలో ధాన్యం తీసుకొని కాటారం మండలంలోని శ్రీ రుద్ర జిన్నింగ్ పత్తి మిల్లులో తూకం వేయగా 24టన్నుల985 కిలోలు చూపించింది. అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ తూకం వేయగా 24 టన్నుల 940 కిలోలు వచ్చింది. అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీ తూకంలో భారీ ఎత్తున రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దామరకుంట కొనుగోలు కేంద్రం నుండి 20 లారీలు అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీస్‌కు పంపిస్తే 13 లారీలకు తూకం తక్కువ వచ్చిందని నిర్వాకులు తెలపడంతో రైతులు రైస్ మిల్లు వద్ద పరీక్షించగా భారీ ఎత్తున రైతులను దోపిడీ చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓవైపు ప్రభుత్వం, అధికారులు చెబుతుంటే, రైస్ మిల్లర్లు మాత్రం రైతులను దోచుకునేందుకు కొత్తదారులు వెతుకుతున్నారు. వే బ్రిడ్జి నిర్వాహకులతో కుమ్మక్కై, ధాన్యం తూకంలో ఏకంగా క్వింటాళ్ల తేడా చూపిస్తున్నారు.

రైతులను పీల్చి పిప్పి చేస్తున్నారు

మిల్లర్లు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, వే బ్రిడ్జి తూకంలో మోసం చేస్తున్నారని, రైతుల రక్తాన్ని జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారు. ఎన్ని కష్టాలు పడితే పంట ఇక్కడికి వచ్చిందో మాకు మాత్రమే తెలుసు. మా కష్టాన్ని నిలువు దోపిడీ చేస్తున్నారు. మిల్లర్లు ఇష్ట రాజ్యాంగ దోపిడీ చేస్తున్న అధికారుల పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. అధికారులు సరైన చర్యలు చేపట్టకపోవడంతో మిల్లర్లు ఆగడాలు సృతిమించిపోతున్నాయిఈ విషయంలో మిల్లర్లకు, అధికారులకు చీకటి ఒప్పందం ఉందనే అనుమానం తలెత్తుతోంది. ఈ సీజన్లో ఇప్పటికే వేల క్వింటాళ్ల ధాన్యం ఈ వే బ్రిడ్జి లో కాంట వేసి ఉంటారు. ఈ వే బ్రిడ్జి ద్వారా కాంటా అయినా నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించి, వే బ్రిడ్జి యాజమాన్యంపై, సంబంధిత మిల్లర్లపై, వారికి సహకరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.



-రైతు బొమ్మ రాజు

స్థాయీ సంఘాలేవీ ?

పంచాయతీల్లో సలహాలు, సూచనలకు నియామకం
సఘాలను విస్మరిస్తున్న పాలకవర్గాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



గ్రామస్థాయిలో లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తి చూపినప్పుడే పంచాయతీల పాలన మెరుగుపడుతోంది.అన్ని పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నెలనెలా పల్లెప్రగతి ద్వారా నిధులు విడుదల చేస్తోంది. అభివృద్ధి పనులు ప్రాధాన్యతా క్రమంలో చేపట్టడంతో పాలకవర్గాలు స్థానిక కమిటీల సూచనలు, సలహాలు పక్కన పెడుతున్న పరిస్థితి.గ్రామాల్లో నెలకొంది.2014 నుంచి స్థానిక స్థాయీ సంఘాల ఎంపిక తెరపైకి వచ్చింది. ప్రతి పంచాయతీలో నాలుగు సంఘాలు పాలకవర్గాలకు అనుసంధానంగా ఎంపిక చేశారు. ఏ పంచాయతీలోను స్థానిక స్థాయి సంఘాలకు ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో కొన్ని పంచాయతీల్లో సభ్యుల సుమావేశాల దరిదాపుల్లోకి కూడా రావడం లేదు. మండలంలో మొత్తం 15 గ్రామపంచాయితీలు ఉండగా ఒక్కొక్క పంచాయతీలో నాలుగు స్థాయీ సంఘాలను ఎంపిక చేశారు.ప్రతి కమిటీలో సర్పంచ్, కార్యదర్శితోపాటు 15-30 మంది సభ్యులు ఉంటారు.ఇందులో 50 శాతం మంది మహిళలు ఉంటారు. మొత్తం 15 పంచాయతీలకు 60 స్థాయీ సంఘాలు ఉన్నాయి. ఇందులో ఇందులో సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు మినహా 895 మంది సభ్యులు ఉన్నారు. ప్రభుత్వ పరంగా గౌరవ వేతనం ఉండదు. గ్రాభివృద్ధికి వీరి సలహాలు,సూచనలే కీలకం. కనీసం వారిని పాలక వర్గాలు గ్రామసభలకు కూడా ఆహ్వానించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పారిశుద్ధ్యం, డంపింగ్ యార్డ్, శ్మశాన వాటికల నిర్వహణకు సలహాలు ఇవ్వాల్సి ఉంటుంది. వీధి దీపాలు పరిశీలిస్తూ విద్యుత్ పొదుపునకు సహకరించాలి. నర్సరీల నిర్వహణకు సూచనలు, మొక్కలు నాటడం, పచ్చదనం పెంపొందించడం, ప్రజాపనులు, సంతలకు సంబంధించి పర్యవేక్షణ సూచనలు చేయాల్సి ఉంటుంది. ఇవేమీ కానరావడంతో ఎక్కడి లోపాలు అక్కడే అన్న చందంగా మారింది.

ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎస్ లక్ష్మణ్

నవతెలంగాణ -ములుగు

2023 - 24 విద్యా సంవత్సరం గాను కార్పొరేట్ (ఇంటర్) కళాశాలలో ప్రవేశం పొందుటకు ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతిలో 7.0జిపిఏ ఆపై ఫలితాలు సాధించిన ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎస్ లక్షన్ సోమవారం ప్రకటనలో తెలిపారు. మెరిట్ ఆధారంగా విద్యార్థులు ఆన్లైన్ ద్వారా మాత్రమే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారన్నారు. 22.05.2023 నుండి 03.06.2023 తేదీ లోపు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలు WWW.telangana.cgg.gov.inవెబ్ సైట్‌ను సంప్రదించొచ్చని సూచించారు.

25 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి నీ

నవతెలంగాణ- ములుగు

విద్యా వనరుల కేంద్రంలో కాంటాక్ట్ పద్ధతులు పనిచేసే వారు ఈనెల 25 లోపు ఐఎస్ఎంఎస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి నీ తెలిపారు. ములుగు జిల్లాలో సమగ్రశిక్షా క్రింద మండల విద్యావనరుల కేంద్రాల్లో తాత్కాలికంగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఐఈఆర్పిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్‌లు, డాటాఎంట్రీ ఆపరేటర్లు , జిల్లా ప్రాజెక్ట్ కార్యాలయంలో తాత్కాలికంగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్స్, సిస్టం అనాలసిట్స్, డాటాఎంట్రీ ఆపరేటర్లు ప్రస్తుత స్థానం నుండి ఇతర స్థానాల మార్పును కోరే వారు వారి అభ్యర్థనను ఐఎస్ఎంఎస్ పోర్టల్‌లో https://schooledu.telangana.gov.in/ ISMS ఆన్‌లైన్ లో ఈనెల 23 నుండి 25వరకు సమర్పించాల్స ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తారని, దీనికి సంభందించిన సమగ్ర వివరాలు, సూచనలు, మార్గదర్శకాలు వెబ్ సైట్‌లో చూడొచ్చని తెలిపారు.

శాశ్వత అంగవైకల్య పత్రాలు జారీ చేయాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

దివ్యాంగులకు తాత్కాలికంగా అంగవైకల్య పత్రాలు జారీ చేసినందున వారిని పునర్ పరిశీలించి శాశ్వత అంగవైకల్య పత్రాలు జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినందున జయశంకర్ జిల్లాలోని మహదేవపూర్ మండల పరిధి తాత్కాలిక అంగవైకల్య పత్రాలు కలిగిన వారు నేడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని నూతన వంద పడకల ఆసుపత్రి ఆవరణలో ఆర్థోపెడిక్ విభాగంలో సదరన్ క్యాంపునకు హాజరు కావాలని ఎంపీడీవో రవీంద్రనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపునకు తాత్కాలిక అంగవైకల్య పత్రాలను ఆధార్‌కార్డు వివరాలను స్లాట్ బుక్ చేసుకుని హాజరు అవ్వాలని సూచించారు.

గాలి వాన బాధితులకు అండగా ఉంటాం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలలో గాలివాన ప్రభావం వల్ల నష్టపోయిన వారందరికీ అండగా ఉండి ఆదుకుంటామని ఎంపీపీ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాపాయిపల్లి సంద్రగూడెం బాలాజీ నగర్ దుంపలగూడెం గ్రామాలలో గాలివానకు సర్వం కోల్పోయిన కుటుంబాలను టిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అదేరియా పడొద్దు అని చెప్పి మనో ధైర్యాన్ని కల్పించడం జరిగింది, వెంటనే రెవెన్యూ అధికారులను పిలిపించి బాధితులకి పునరావాసం కోసం తక్షణ సహాయం అందజేయాలని కోరారు. పూర్తిగా కోల్పోయిన ఇండ్ల స్థానంలో గృహలక్ష్మి పథకం ద్వారా బాధితులకు ఇండ్లు మంజూరు చేయిస్తామని, రెవెన్యూ అధికారులకు బాధితులకు త్వరలోనే నష్టపరిహారం అందే విధంగా చూడాలని సూచన చేశారు. బీఆర్ఎస్ తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మంత్రి సత్యవతి రాథోడ్ దృష్టికి జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ తో కలిసి తీసుకు వెళ్తామని అన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని మండల అధ్యక్షులు సూరపనేని సాయికుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పథ్వీరాజ్ ఉట్ల గోవిందరావుపేట మీడియా కన్వీనర్, ప్రసార కార్యదర్శి లౌడియా గణేష్ లాల్, సీనియర్ నాయకులు గొల్లల నర్సిరెడ్డి,పాపయ్య పల్లె సర్పంచ్ రాకేష్, బాలాజీ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాలోత్ గాంధీ, ఫణి కుమార్, సారయ్య, జె ప్రతాప్, సీనియర్ నాయకులు యన్ సమ్మక్క, బుచ్చిరెడ్డి, సాయిబాబా, పి వెంకటేశ్వరరావు, పోతురాజు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



పలువురికి బీఆర్ఎస్ పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రావల్లికోట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పర్యాబోయిన ఐలయ్య, తడకల రమాదేవి, రాంచరణ్ అక్కినేని, గురజాల సమ్మక్కను బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి,పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ పరా మర్శించారు. బెగులూరు, అంబటిపల్లి, మహాదేవపూర్ గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం సురారం గ్రామంలో బండం సంపత్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అంబటి పెల్లి గ్రామంలో కూడా శుభకార్యాలకు హాజరయ్యారు. మండల అధ్యక్షులు కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



జాతీయ మానవ హక్కుల కమిటీ పట్టణ అధ్యక్షులుగా బాలకృష్ణ నియామకం

నవతెలంగాణ- ములుగు

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్హెచ్ఆర్సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు ములుగు పట్టణ అధ్యక్షులుగా పట్టణ పరిధి లోని బండారుపల్లి గ్రామానికి చెందిన కూరాకుల బాలకష్ణ నియామకమయ్యారు. ఎన్హెచ్ఆర్సి ములుగు మండల అధ్యక్షులు అజ్మీర దేవ్ సింగ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కుంట ఏడుకొండలు, జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రవీణ్, లీడర్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ కేశెట్టి సందీప్ లు బాలకష్ణకు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ములుగు పట్టణ అధ్యక్షులుగా నియామకమైన కూరాకుల బాల కృష్ణ మాట్లాడుతూ ఎన్‌హెచ్ఆర్సి విధివిధానాలకు అనుగుణంగా సంస్థ బలోపేతం కోసం శాయశక్తుల కషి చేస్తానని, అవినీతి రహిత సమాజం కోసం పాటు పడతానని అన్నారు. తన నియమాగానికి సహకరించిన రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎలకంటి రాజు, సంయుక్త కార్యదర్శి పోలోజు రామూర్తి, రాష్ట్ర ఈసి మెంబర్లు పిల్లల రాణి, చల్లూరు మహేందర్, గులగట్టు సంజీవ, మహమ్మద్ రియాజ్, రేండ్ల సంతోష్, జిల్లా నాయకులు మల్యాల మనోహర్, పర్వతాల రమేష్, అక్కపెల్లి అరవింద్, బేతంచెర్ల అశోక్, మహిళా ప్రతినిధి గుర్రం సుభాషిని లకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి సాదు రాకేష్, రతన్‌సింగ్, అమ్మ కుమారస్వామి, శ్యాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణను పలువురు మేధావులు, సామాజిక ఉద్యమకారులు అభినందించారు.



స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రామకృష్ణాపూర్ టి గ్రామానికి చెందిన బొంపల్లి శివమణి ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు సోమవారం మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తమతో పది సంవత్సరాలు చదువుకొని తమ మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. మృతుడి తల్లిదండ్రులకు 50 కిలోల బియ్యం, 10 వేల రూపాయలను అందజేశారు. స్నేహితుని కుటుంబానికి 2011-2012 బ్యాచ్ విద్యార్థులము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎలావేనా మనోజ్, రాజేందర్, యోగానందం, కొండ్ర నాగరాజు, నరాల నాగరాజు, ఓరుగంటి సురేష్, కాటం వెంకటేష్, మచ్చ ప్రభాకర్, తిరుపతి, కోమల, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ఎడపల్లి గ్రామంలో పర్వతం గోపి- రాజమని వివాహం ఆదివారం రాత్రి జరిగింది. శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ యువనేత దుద్దిళ్ళ శ్రీనుబాబు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మహాదేవపూర్‌కు చెందిన ముంతయాజు కూతురు ఇటీవల వివాహం జరిగింది. మహాదేవపూర్‌కు చెందిన షఫీ కుమారుడు వివాహం జరగగా ఆయన హాజరై ఆశీర్వదంచారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, గుడాల అరుణ శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు కటకం అశోక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరాశలో ఉపాధ్యాయులు : ఎస్టీయూ

నవతెలంగాణ- ములుగు

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది సం వత్సరాలుగా ఉపాధ్యాయులు పదోన్నతులు లేక, ఐదు సంవ త్సరాలుగా బదిలీలు లేక తీవ్ర నిరాశ, నిస్పృహలతో ఉన్నా రని ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏళ్ల మధుసూదన్, శిరుప సతీష్ కుమార్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. పలు మార్లు రాష్ట్ర ప్రభుత్వానికి అనేక రూపాల్లో మొర పెట్టుకున్నా పట్టించుకునే నాథుడే లేరన్నారు. బదిలీలు, పదోన్నతులపై హైకోర్టు విధించిన స్టే ఎత్తివేతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, పారిశుధ్యం, ఏక రూప దుస్తులు వంటి బోధనేతర పనుల వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని టీఆర్టీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాల్లో మాదిరిగా, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు, వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతులు కల్పించే దిశలో ఆలోచన చేయాలని కోరారు. నూతన పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేయాలని, ఇంటీరియర్ రిలీఫ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

శ్యామల్‌నాయక్ కళాబృందంకు సత్కారం

నవతెలంగాణ- ములుగు



రిటైర్డ్ ఉపాధ్యాయుడు పి శ్యామల్‌నాయక్ కళా బృందాన్ని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఘనంగా సోమవారం ప్రజా సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ సన్మానించారు. అనంతరం ముంజాల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ శ్యామల నాయక్ నిస్వార్థంగా నీతి నిజాయితీగా ఆయన సొంత ఖర్చులతో ఏడు మండలాలు 70 రోజులు ఏజెన్సీ మారుమూల గ్రామాలలో కళాజాత బృందంచే ప్రజల్లో మార్పు తీసుకురావడం కోసం కృషజ చేశారన్నారు. ఓటు హక్కును అమ్ముకోవద్దని ఓటుకు నోటు నిషేధించాలని ప్రచారం నిర్వహించారన్నారు. వృద్ధప్యంలో కూడా ఎండ తీవ్రంగా ఉన్నా 70 రోజులు ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించడం గర్వించదగ్గ విషయమన్నారు.

అనాథ పిల్లలకు అండగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం పాసిగడ్డతండా గ్రామానికి చెందిన భూక్య సురేష్,వసంత దంపతులు రెండేళ్ల క్రితం చనిపోయారు. దీంతో వారి పిల్లలు అనాధలు అయ్యారు. అనాధ పిల్లలైన తిరుపతి,లక్ పతి,సంజన,రాజ్ కుమార్ బిక్కు బిక్కున జీవితం గడుపుతున్నారు..శనివారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో వారి ఇంటి పై కప్పు రేకులు గాలికి ఎగిరిపోవడంతో నిరాశ్రయులుగా మారారు. ఈ విషయాన్ని తెల్సుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతి స్పందించి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. సోమవారం ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం కింద 5వేల రూపాయలను,నిత్యావసర సరుకులను అందించారు. రెండు రోజుల్లోగా వారి ఇంటి మరమ్మతు పనులను ప్రారంభించి వారికి సహాయం చేస్తామని తెలిపారు.వారి చదువు బాధ్యతలను కూడా తామే తీసుకుంటున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతి తెలిపారు. ప్రతి కుటుంబానికి అండగా ఉండడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ సాంబరాతి పోషన్న,జిల్లా జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి రాజు, మండల ఇంచార్జ్ లౌడియా రాజు నాయక్, బోనాల మధు, మస్క శంకర్, చింతకింది రాజు,బొగ్గుల నాగరాజు, కవ్వల సంతు, మల్లిఖార్జున్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు



అధైర్య పడవద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతు సమితి మండల అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు అన్నారు. పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు మండలంలో నాచారం గ్రామానికి చెందిన కలవేని సమ్మయ్య అనే నిరుపేద కుటుంబానికి చెందిన పూరిల్లు ఇటీవల షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బాధితుడిన పరామర్శించ ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకెష్, తాజోద్దీన్, రాజయ్య, సతీష్,రవి, సుధాకర్, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ చైర్మన్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు

నవతెలంగాణ-గణపురం



తెలంగాణ రాష్ట్ర మాత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ గా పిట్టల రవీందర్ ముదిరాజ్ ప్రమాణ స్వీకారం చేయగా ఆయనను సోమవారం ముదిరాజ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య .జిల్లా ఉపాధ్యక్షులు చాడ కిష్టస్వామి. మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య, రాష్ట ప్రధాన కార్యదర్శి పల్లవేణి అశోక్, మాత్స్య శాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుస్సా మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాచారం మహిళ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు



జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొండ రాజక్క ఆద్వర్యంలో నాచారం గ్రామ కాంగ్రెస్ నూతన మహిళ కమిటి వేసినటు తెలిపారు.గ్రామ కమిటీ మహిళ అధ్యక్షురాలిగా గండు రేణుక, ఉపాధ్యక్షురాలుగా తోకల చంద్రకళ, ప్రధాన కార్యదర్శిగా ఉప్పుల జయల్, కోశాధికారిగా సెంకేసి భాగ్య, కార్యదర్శిగా దొంతుల సునీత, సహాయ కార్యదర్శిగా దొండపాటి సునీతతోపాటు ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఐన్నపు రవి, మాజీ సర్పంచ్ రాజైలు, గ్రామశాఖ అధ్యక్షుడు కన్నూరి రవి, గాదే ప్రకాష్, మామిండ్ల శ్రీనివాస్, కన్నూరి అశోక్, పోలవేణి భాస్కర్, ఒర్రె వెంకటేష్, కోట రాజు,ఉప సర్పంచ్ ధరావత్ శారద రవి,వార్డ్ మెంబర్లు తోకల శ్రీను,సప్పిడి రాజయ్య,తుటి దేవేందర్ పాల్గొన్నారు.